నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
బుధవారం 9 ఆగస్టు 2023
1

యూఎస్‌పీసీ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వేలేరు

విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై యుఎస్పిసి ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళన కార్యక్రమాల పోస్టర్‌ను మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర బాధ్యులు నన్నే బోయిన తిరుపతి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు సత్వరమే జరపాలని,సిపిఎస్ విధానం రద్దు చేయాలని, విద్యాశాఖలో భాగమైన సమగ్రశిక్ష లో పనిచేస్తున్న సిఆర్పి తదితరులను రెగ్యులైజేషన్ చేయాలని, పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు గడ్డి శ్రీనివాస్,టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు గంటే సదయ్య ,యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జి.కుటుంబరావు, మండల రాష్ట్ర బాధ్యులు రాజన్న, సారయ్య, సదానందం, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు : ఒకరి మృతి



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ధర్మారం గ్రామ శివారులో హనుమకొండ నుండి పరకాలకి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి వస్తున్న కారు మితిమీరిన వేగంతో ఢీకొటడంతో పరకాల పట్టణ కేంద్రానికి చెందిన పసుల మొగిలి 55 అక్కడికక్కడే మతి చెందగా వారి భార్య సావిత్రికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పరకాల ఎస్ఐ శివకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించి మృతిచెందిన పసుల మొగిలి మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పరకాలకు తరలించారు. కారు డ్రైవర్, అలాగే యజమాని పరారైనట్లు గ్రామస్తులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకష్ణ తెలిపారు.

అధికారంలోకి వస్తే పూలే విద్యా భరోసా

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-హనుమకొండ

రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థులకు పూలే విద్యా భరోసాతోపాటు ప్రభుత్వ ఏర్పాటులో కూడా విద్యార్థులకే పదవులు లభిస్తాయని తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. మంగళవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో బహుజన రాజ్యాధికారం కోసం బహుజన విద్యార్థి గర్జన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ అధికారంలోకి వస్తుందని మొదటి ప్రాధాన్యత కేవలం విద్యార్థులకే అని ప్రభుత్వ ఏర్పాట్లు కూడాదాదాపు అన్ని పదవులు విద్యార్థులకు అందిస్తామని ప్రకటించారు. మేము అధికారంలోకి రాగానే మొట్టమొదటిసారిగా పూలే విద్య భరోసా కార్యక్రమాన్ని చేపడతామని విద్యార్థులందరికీ మెట్రో తో సహా ప్రభుత్వ బస్సులలో 50 శాతం ప్రయాణ రాయితీ కల్పిస్తామని 33 జిల్లాలకు 33 సైనిక్ పాఠశాలలు, ప్రతి విద్యార్థి మీద రూ.75 వేలు ఖర్చు చేస్తామని, విదేశీ విద్యకు ప్రతి మండలం నుండి అయిదుగురుని ఎంపిక చేస్తామని 8 నుండి 12వ తరగతిలో విద్యార్థులకు నాలుగవ భాషగా కోడింగ్, ఏ వన్ నేర్పిస్తామని ప్రకటించారు. అలాగే జిల్లాకు కలాం బిజినెస్ సెంటర్ స్థాపన కొత్త వ్యాపారాలు చేసేవారికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తామని అన్నారు. అనధికారిక బెల్ట్‌షాపుల మూసి వేత, ప్రతి మండలంలో కమ్యూనిటీ వెడ్డింగ్ కార్యక్రమాలు కళా సంస్కృతిక సంస్థలను ఏర్పాటు చేయడం వీటితోపాటు కాన్షీరాం స్టూడెంట్ స్పార్క్ సెంటర్ ఏర్పాటు పదివేల ఐదు వందల గ్రామాల్లో పోటీ పరీక్షలకు రీడింగ్, కోచింగ్ సెంటర్ ప్రతి పార్టీ సెంటర్లో 24/7 ఉచిత వైఫై, కంప్యూటర్ సౌకర్యం, ప్రతినెల 15 వేల స్టాఫ్ అండ్ తో రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల కిట్లు, పోషకాహార తోడ్పాటులు ప్రతి జిల్లాలో అంతర్జాతీయ క్రీడా ప్రాంగణాలు తదితర అంశాలను పరిగణనలోకి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. నేను వరంగల్ కు ఎప్పుడు వచ్చినా ఇక్కడ అడిషనల్ ఎస్పీగా పనిచేసిన రోజులు గుర్తుకొస్తున్నాయని ఇక్కడ ఉన్న బిడ్డలందరూ ప్రపంచస్థాయికి ఎదగాలని అందుకోసమే బిఎస్పి అధికారంలోకి రావాలని ప్రతి విద్యార్థి బిఎస్పిని ఆదరించాలని కోరారు.

ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు మంద శ్యామ్ అరుణ శ్రీ మారిపల్లి మనోజ్ శనిగరం రాజేంద్రప్రసాద్ మెట్ల కార్తీక్, బొల్లంపల్లి సారయ్య, అట్లూరి పద్మ సునీల్ పొల్లూరి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవాలి : బొట్ల



నవతెలంగాణ-కాజీపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్ట పోయిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి అన్నారు. నిర్మల మోహన్ స్వచ్ఛంద సేవా సంస్థ కామారెడ్డి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రావుల శివకుమార్ సమక్షంలో 35 వేల విలువగల నిత్యవసర సరుకులను మంగళవారం కాజీపేట మండలం మడికొండ ఎంఎస్ నగర్ గుడిసె వాసులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల చక్రపాణి, ప్రజా సంఘాల నాయకులు చుక్కయ్య హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ నగరం అతలాకుతలమైందని, ఎంఎస్ నగర్ గుడిసె వాసుల ఇళ్లలోకి నీరు చేరి ప్రజల తీవ్రఇబ్బందులు పడ్డారని, తినడానికి సైతం తీవ్ర ఇబ్బందులు పడుతుండగా నిర్మల మోహన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కాలనీ వాసులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. విపత్కర పరిస్థితిలో ఉన్న ప్రజలను ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకోవాలని. కనీసం మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకుల్ని పంపిణీ చేసి పేద ప్రజలను ఆదుకోవాలన్నారు భవిష్యత్తులో నిర్మల మోహన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీకాంత్ మార్గదర్శకత్వంలో మహిళలు పిల్లల ఆరోగ్య సంరక్షణ కొరకు హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తొట్టే మల్లేశం, ఓరుగంటి సాంబయ్య,జంపాల రమేష్, సంటి రవి, మోహన్, రా జు, ఎల్లన్న, యాదగిరి,నాగమణి, దేవి, కొమురమ్మ లక్ష్మి, మాస్, ఎల్లమ్మ పాల్గొన్నారు.

విద్యారంగం సమస్యల పరిష్కారానికై విస్తృత పోరాటాలు

రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ యాత్రలు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.మూర్తి



నవతెలంగాణ-నర్సంపేట

విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ విస్తృతమైన పోరాటాలు చేప డుతుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.మూర్తి అన్నా రు. మంగళవారం పట్టణంలో ఎస్ఎఫ్ఐ సంఘర్షణ యాత్రను మూర్తి ప్రారంభించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్య క్షులు చుక్క ప్రశాంత్ అధ్యక్షత వహించిన సమావేశంలో మూర్తి మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ళ, గురుకులాలు,కేజీబీవీ విద్యాసంస్థలు జూనియర్ కాలేజీలు సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన హామీల నిలబెట్టుకోవడం వల్ల వైఫల్యం చెందిందని విమర్శించారు. తక్షణమే ఇంటర్మీయేడియేట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించాలన్నారు.విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ల నియమకాలు చేపట్టాలన్నారు. పెరిగిన ధరల అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. ఖాళీగాఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటికీ నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 తో విద్యారంగాన్ని పేదవర్గాలకు దూరం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యావిధానం భారత రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైందని విద్యలో శాస్త్రీయమైన దక్పథానికి తూట్లు పొడిచే విధంగా ఉందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆందోళన పోరాటు చేపడుతుం దని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా ఉద్యోగాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించాయన్నారు. ప్రభుత్వాలుఅనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ జిల్లా విద్యారంగం సమగ్ర అభివద్ధికై ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ ఐదు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర జయప్రదంకై విద్యార్థులు, ఉపాధ్యాయులు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంఘర్షణ సైకిల్ యాత్ర ద్వారా వచ్చిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రశాంత్, రాకేష్, అక్షిత, జిల్లా కమిటీ సభ్యులు శతి, జ్యోతి, వినోద్, నాయకులు గణేష్, సాయిగౌస్ పాల్గొన్నారు.

తెలంగాణ పాటకు ప్రపంచఖ్యాతి తెచ్చిన గద్దర్

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ పాటకు ప్రపంచ ఖ్యాతి తెచ్చిన ప్రజా వాగ్గేయకారుడు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో తన పాటద్వారా పల్లె పల్లెనా భావజాలవ్యాప్తి చేసినవ్యక్తి గద్దర్ అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ మతిచెందగా కాజీపేట చౌరస్తా నందు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గద్దర్ చిత్రపటానికి వినయ భాస్కర్ హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పాటకు ప్రపంచఖ్యాతి తెచ్చిన ప్రజా వాగ్గేయకారుడు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో తన పాట ద్వారా పల్లెపల్లెనా భావజాలవ్యాప్తి చేసిన గద్దర్ మరణం తీవ్రదిగ్భ్రాంతి గురిచేసిందన్నారు. తెలంగాణ కోసం తన ఆటపాటలతో ప్రజల్లో స్వరాష్ట్ర చైతన్యాన్ని రగిలించిన గద్దర్ ప్రజాయుద్ధనౌకగా ప్రజల హృదయాల్లో నిలిచారని, ప్రజలకోసం తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసి ప్రజలకోసమే బతికాడని, గద్దర్ మరణంతో యావత్ తెలంగాణ గొప్ప ప్రజా కవిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం గద్దర్ చేసిన సాంస్కృతిక పోరాటం మరువలేనిది అన్నారు.

సాధారణ బుర్రకథ కళాకారుడుగా ప్రారంభమైన గద్దర్ కళాజీవితం, విప్లవ రాజకీయాలతో మమేకమై, అనంతర కాలంలో తెలంగాణ సాధన కోసం సాగిన ఉద్యమంలో సాంస్కృతిక పోరాటంలో ఉన్నత స్థాయికి చేరిందన్నారు. కవిగా గద్దర్ ప్రజా కళలకు, ఉద్యమాలకు చేసిన సేవలు మరుపురానివన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగరావు, నాయకులు సుంచు కృష్ణ, దువ్వ కనకరాజు, నయీమ్ జుబేర్, కాటపురం రాజు, ఎండి సోనీ, తేలు సారంగపాణి,సర్వర్, పిట్టలకళ్యాణ్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు హారంగా వ్యవసాయ యాంత్రీకరణ

రూ.75 కోట్ల ప్రాజెక్టు మంజూరు..51వేల మంది రైతులకు లబ్ది
రైతుకు ఇష్టానుసారమే సబ్సిడీ పనిముట్లు
రైతు కంట కన్నీరు తుడ్చింది కేసీఆర్..
సొంత ఊర్లు మునిగితేనే పట్టించుకోనోళ్లు విమర్శలు సిగ్గుచేటు
రాజకీయాలకు అతీతంగా రూ.42 కోట్ల నష్టపరిహారం పంపిణీ
సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

రూ.75 కోట్ల ప్రాజెక్టుతో 51 వేల మంది రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ హారంగా అందించబోతున్నామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో ఉద్యమంలో నుంచి వచ్చిన ప్రతి మాటను అమలు చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగపర్చామన్నారు. నియోజక వర్గంలో రైతు కేంద్ర బిందువుగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిచేయుతనిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక పోకడల వైపు దూసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వడగండ్ల వానలతో నష్టపోయి పుట్టెడు దుఖంలో ఉన్న రైతులను సీఎం కేసీఆర్ ఓదార్చాడన్నారు. రైతులకు ఎకరాకు రూ.10 వేల పరిహారం ప్రకటించి 38 వేల మంది పైగా రూ.42 కోట్ల పరిహారాన్ని విడుదల చేశారన్నారు. రైతుల స్థితిగతులు వివరించగా వెంటనే స్పందించి వ్యవసాయ యాంత్రీకరణకై రూ.32.50 కోట్ల సబ్సిడీ మంజూరిచ్చి నేడు విడుదల చేశారన్నారు. 161 రకాల ఆధునికమైన యాంత్రీకరణలు రైతుల అభిష్టానుసారమే అందించనున్నామన్నారు. 18 వేల పీవీసీ, హెచ్‌డీ యూనిట్‌లు, కరెంట్ మోటర్‌లు, ఇతర ఆధునీక పరికరాలు, మిషనరీలను మార్కెట్‌లో ఉన్న ధరలకే ఇస్తున్నామన్నారు.మూడురోజుల్లో వివిధ కంపెనీలచే యాంత్రీకరణ ఇగ్జిబిషన్ నిర్వహించి పనిముట్లపై అవగాహన పెంచుతామన్నారు. ఒక్కో యూనిట్ విలువ రూ.1లక్ష ఉంటుందని, పలు రకాల వాటికి యూనిట్ విలువ మినాహా ఉంటుందన్నారు. పోడు రైతులకు కూడా ఈ సబ్సిడీ పథకం వర్తింపజేస్తామ న్నారు. రైతు ఉత్పాదక సంఘాలు, పీఏసీఎస్ సొసైటీలు, మహిళా సంఘాలకుప్రత్యేకంగా బ్యాంకర్‌ల సహకారంతో పెద్దమొత్తంలో యూనిట్‌లను కేటాయించనున్నట్లు చెప్పారు. రెండేండ్లు కరోనా కష్టకాలం ఎదురైన రైతులు ఆదుకోవడంలో ఎక్కడా రాజీపడకుండా సంక్షేమ పథకాలను అమలు చేసి కేసీఆర్ మరో సారి రైతు పక్షపాతిగా నిలిచాడన్నారు.

82శాతం మంది రైతులకు ఇన్‌పుడ్ సబ్సిడీ పరిహారం పది రోజుల్లోనే అందించబోతున్నామని చెప్పారు. ఇంతకు ముందే రూ.14 కోట్ల నష్టపరిహారం తాజాగా మరోరూ.42 కోట్లను రైతులకు అందంచబోతున్నామన్నారు. మరో తొమ్మిదేండ్లగా నియోజకవర్గంలో వ్యవసాయ పండుగ కొనసాగుతుందని ఇటీవల అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ పాకాల ఆయకట్టు ప్రాంతం వృద్ధి చెందితున్న విధానాన్ని తన మాటాల్లో వ్యక్తపర్చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇటివల ఓ ఇద్దరు పెద్ద మనుషులు రైతులపై మొసలి కన్నీరు పెడు తున్నారని, మీ పదవీ కాలంలో నియోజవర్గానికి ఒక్క బైనా ప్రత్యేక ప్రాజెక్టును తీసుకొచ్చారన్నారు. సొంత ఊర్లు మునుగుతుండగా తొంగి చూసిన వారు లేర న్నారు. రైతుకు ఎదురైనా ప్రతి కష్టంలో తాను పాలు పంచుకొంటూ ఆదుకున్నామని గుర్తు చేశారు. సబ్సి డీపై చిల్లర మాట్లాడడం విడ్డూరంగా ఉందని మీ మొఖాలకు పట్టుమని పది మందితోనైనా కేసీఆర్‌కు వినతి పత్రం ఇచ్చారాని ప్రశ్నించారు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయని అక్కడక్కడా తిరుగుతూ విమర్శలు చేయడం గమనిస్తున్నామన్నారు. దీనికి ధీటుగా సమాదానంగా మరో వంద రోజుల్లో సంచలన వార్తలు వినబోతున్నారని తెలిపారు.

ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ క్లస్టర్ ఇంచార్జీలు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, గుంటి కిషన్, దార్ల రమాదేవి, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓ కార్యాలయం ముందు కాంట్రాక్టు ఏఎన్‌ఎంల ధర్నా



నవతెలంగాణ-మట్టెవాడ

వైద్య ఆరోగ్యశాఖలో గత 20 సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎం లను యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, యూరోపియన్ ఏఎన్ఎంలు, హెచ్‌ఆర్డి ఏఎన్ఎంలు,ఆర్‌సిహెచ్ ఏఎన్ఎంలు, ఇతర అన్ని స్కీంలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు గత రెండు దశాబ్దాలుగా రెగ్యులర్ కాకుండా, సమాన పనికి సమాన వేతనం అమలు కాకుండా, ఇతర అన్ని సమస్యలు పరిష్కారం కాకుండ నిర్లక్ష్యానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలందరినీ యధావిధిగా పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 1520 ఏఎన్ఎం పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తూ రాతపరీక్ష రాయాలని, ఇంగ్లీషులో పరీక్ష ఉంటుందని, 49ఏళ్లు దాటిన వారికి అవకాశం కల్పించకుండ నిబంధనలు పెట్టడం అత్యంత అన్యాయం, ఈ నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బేషరతుగా రద్దు చేసి కాంట్రాక్టు ఏఎన్ఎంలందరిని యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 15 నుండి సమ్మె చేస్తామని కమిషనర్ ,ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇతర అధికారులందరికి వినతి పత్రాలు సమర్పించామని అధికారులు,ప్రభుత్వం వెంటనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించి సమ్మెను నివారించాలని విజ్ఞప్తి చేశారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం కాకపోతే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన రోజైనా ఆగస్టు 15న జెండా ఆవిష్కరణ చేసిన తర్వాత నుండి విధులు బహిష్కరించి సమ్మెలోకి వెళ్తామని తెలియజేశారు.రాబోవు రోజుల్లో జరుగు పోరాటాలకు యూనియన్లకు అతీతంగా వైద్య ఆరోగ్య శాఖలోని అన్ని ట్రేడ్ యూనియన్లు,క్యాడర్ యూనియన్లు ప్రత్యక్షంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోయూనియన్ నాయకులు ప్రభవతి,సుజాత,చంద్రకళ, సరోజ, నర్మద, విజయలక్ష్మి, విజయ, రజిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులను నమోదు చేసిన నెక్కొండ పోలీసులపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య



నవతెలంగాణ-నర్సంపేట

పేదలపై అక్రమ కేసులను నమోదు చేసిన నెక్కొండ పోలీసులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) వరంగల్‌జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో రంగయ్య మాట్లాడుతూ నెక్కొండ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 436లో 4.38 ఎకరాల ప్రభుత్వ భూమిని యాదవరెడ్డి అనే వ్యక్తి ఆక్రమించుకున్నాడని తెలిపారు. అతను ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు తప్పుడు కేసులను నమోదు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ భూములనుస్వేచ్ఛగా ఆక్రమించుకుంటున్న రియల్ ఎస్టేట్ భూకబ్జాదారులకు ప్రభుత్వం అధికార యంత్రాంగం అండదండలుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం యంత్రాంగం అన్యాక్రాంతమైన 4.38 ఎకరాల భూమిని వెలికి తీసి ప్రభుత్వం హద్దులను నిర్వహించాల్సిన అధికారులు భూకబ్జాకోరుడితో చేతులు కలుపడం బాధ్యతా రాహిత్యమన్నారు. సీపీఐ(ఎం) నెక్కొండ మండల కార్యదర్శి ఎదునూరి వెంకన్న, పట్టణ కార్యదర్శి పల్సర్, ముత్తయ్య, వెంకటయ్య, యాకూబ్ తదితర14 మందిపై తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేయడం అమానుష చర్య అన్నారు. జులై 5న ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారిపై యాదవ రెడ్డి అతని అనుచరులు గుండాలు దాడి చేసి గుడిసెలను కాల్చివేసి అక్కడ ఉంటున్న పేదలను వారిపై దాడి చేసి బెదిరింపులకు గురి చేస్తే చంపివేస్తామని బెదిరింపుల పాల్పడ్డారని తెలిపారు. తిరిగి అతనే పోలీస్ స్టేషన్‌లో పేదలపై అక్రమ ఫిర్యాదును ఎలా స్వీకరిస్తారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ భూమికి హద్దులు నిర్వహించి రక్షించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రెండేండ్లగా ఆందోళ పోరాటాలు చేస్తుండగా అధికారులు పట్టించుకోకపోగా అక్రమ కేసులను బనాయించడం సిగ్గుచేటని దుయ్యపట్టారు. జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయగా సర్వే చేసి నివేదించాలని తహశీల్దార్‌ను ఆదేశించారని 15 రోజులు గడిచినా పట్టించుకోకపోవడం అధికారులు కబ్జాకోరుడితో కుమ్మక్కైయ్యారడానికి నిదర్శమని ఆరోపించారు. ఇప్పటకైనా కలెక్టర్ స్పందించి అక్రమ కేసులను ఎత్తేసి భూమిని రక్షించాలని కోరారు. లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తీవ్రమైన ఆందోళనలను చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి ముంజాల సాయిలు, హన్మకొండ శ్రీధర్ , బోళ్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వరదల నష్టాన్ని అంచనా వేయండి

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-మట్టెవాడ (కార్పొరేషన్)

మహా నగరంలో వరదల వల్ల జరిగిన నష్టంపై ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి బల్దియా అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యా లయంలో వరదల వల్ల జరిగిన నష్టం, అభివృద్ధి పనుల పురోగతిపై నియోజక వర్గాల వారిగా ఇంజనీరింగ్ అధికారులతో కూలంకషంగా సమీక్షించి సమర్ధ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ మహా నగరంలో వరద వల్ల జరిగిన నష్టం పై మంత్రి కేటీఆర్ గత శనివారం హైదరాబాద్ లో సమీక్షించి ప్రజలకు ఉప శమనం కొరకు తక్షణ సహాయంగా రూ 250 కోట్లు మంజూరు చేయడంపై మేయర్ మంత్రి కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలుపారు. భారీ వర్షాల వల్ల జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చి మ, వర్ధన్నపేట, పరకాల నియోజక వర్గాల్లో వాటిల్లి న నష్ట వివరాలను సంబంధిత శాసనసభ్యుల సహ కారంతో సేకరించి నివేదిక సిద్ధం చేయాలని మేయర్ అన్నారు. ఈ నెల 18 నుండి జరిగే పోచమ్మ బోనాల కు గ్రేటర్ వరంగల్‌లోని 66 డివిజన్లలో ని దేవాల యాల్లో లైటింగ్, పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీటి సౌ కర్యంవంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహా నగరంలో పట్టణ ప్రగతి, జనరల్ ఫండ్, సిఎం ఎ, 15వ ఫైనాన్స్, ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్, తదితర పథ కాల క్రింద కొనసాగుతున్న అభివద్ధి పనులను సకాలంలో పూర్తిచేయడంతో పాటు టెండర్ పూర్తయి ఇంకను మొదలు కానీ ఎనులను తక్షణమే చేపట్టాలని అన్నారు. ఈ సమీక్ష లో బల్దియా ఎస్ఈ కష్ణారావు, ఈఈలు శ్రీనివాసరావు, రాజయ్య, సంజయ్ కుమార్, డీఈ లు రవి కుమార్, సంతోష్ బాబు, సారంగం, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ, గడువు తీరిన పురుగుమందులు విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

రూ.57 లక్షల విలువైన నకిలీ మందులు సీజ్, నిందితులపై పీడీ యాక్ట్ : సీపీ రంగనాథ్



నవతెలంగాణ-హన్మకొండ

దేశానికి అన్నం పెట్టే రైతన్నను దగా చేస్తూ నకిలీ మందులతో పాటు గడువు తీరిన పురుగుమందులను విక్రయిస్తున్న మూడు ముఠాల్లోని 11 మంది సభ్యులతో పాటు ప్రభుత్వ నిషేధిత గడ్డి మందు విక్రయిస్తున్న మరో ఇద్దరిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు గీసుకొండ, నర్సంపేట, అయినవోలు పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఈ కేసుల వివరాలను మంగళవారం వరంగల్ సి పి రంగనాథ్ వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వెల్లడించారు. అరెస్ట్ అయిన వారి నుండి పోలీసులు 57 లక్షల విలువైన నకిలీ గడువు తీరిన పురుగుమందులు, నిషేధిత గడ్డి మందు, నకిలీ పురుగు మందుల తయారీకి అవసరమైన రసాయనాలు, ప్రింటింగ్ సామాగ్రి ,ఖాళీ బాటిల్స్, రవాణాకు వినియోగించే ఒక కారు పోలీసులు స్వాధీనం చేసుకున్నారని ఇందులో రూ.24 లక్షల విలువైన గడువు తీరిన పురుగుమందులు రూ.30 లక్షలవిలువ గల నకిలీ పురుగు మందులు రూ.3.53 లక్షల విలువగల ప్రభుత్వ నిషేధిత గడ్డి మందులు ఉన్నాయని సిపి వివరించారు. ఈఅరెస్టుకు సంబంధించి మరిన్ని వివరాలు సిపి రంగనాథ్ వివరించారు. గత నెల 24వ తేదీన పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ గీసుగొండ, వ్యవసాయఅధికారులు సంయుక్తంగా కలిసి గీసుకొండ మండలం మంగళతండాలోని నిందితుడు ఇస్లావత్ వెంకటేష్ సున్నాబత్ వీరన్న నిర్వహిస్తున్న పురుగుమందుల విక్రయషాపులో తనిఖీలు నిర్వహించారు. వారు ఇచ్చిన సమాచారంతో మరికొందరిని పోలీసుఅరెస్ట్ చేశారని వారి నుంచి రూ.24 లక్షలు విలువగల గడువు తీరిన పురుగుమందులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

నకిలీ పురుగు మందుల విక్రయాలు

నర్సంపేట ప్రాంతంలో నకిలీ పురుగుమందుల విక్రయాలు జరుగుతున్నట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో పోలీసులు వ్యవసాయ అధికారులు కలిసిమహేశ్వరంలోని తండాలో నివాసం ఉంటున్న నిందితుడు బుక్య మరాతు రాథోడ్ ఇంటిపై పోలీసులు ముకుమ్మడిగా దాడి జరపగా ఈదాడిలో అధికారులకు విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు ఎలాంటి ముందస్తు ప్రభుత్వ అనుమతి లేకుండా తన ఇంటిని పురుగుల మందుల తయారీ కేంద్రంగా మార్చివేసి దర్జాగా అమ్ముతున్నారు. వీరు నకిలీ పురుగు మందుల తయారీలో భాగంగా పెద్ద పెద్ద డ్రమ్ముల్లో రసాయనాలు పౌడర్లు మిశ్రమాల ద్రావణాన్ని కలిపి వాటిని లీటరు అర లీటరు డబ్బాలో నింపి వాటిపై వివిధ కంపెనీల పేర్లతో ఎవరికీ అనుమానం రాకుండా ఆకర్షణీయమైన లేబుల్ లను కూడా అతికించి రైతులకుఅనుమానం రాకుండా విక్రయించేవారు. ఈ నకిలీ పురుగుమందుల తయారీ అవసరమైన ముడి సరుకును హైదరాబాదులో కొనుగోలు చేస్తున్నట్లుగా నిందితులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు వ్యవసాయ అధికారులు హైదరాబాదులో ఎలాంటి అనుమతులు లేకుండా నకిలీ పురుగుమందులతో పాటు బయో ఉత్పాదకాలు తయారు చేస్తున్న మల్టీకేం ఆగ్రో ఇండస్ట్రీపై దాడులు నిర్వహించి ముగ్గురు నిలుతులను అరెస్ట్ చేశారు వారి నుండి 26 లక్షల 50 వేల విలువగల నకిలీ పురుగుమందులతో పాటు ఇతర సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.మరో సంఘటనలో పోలీసులు చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో నకిలీ పురుగుమందు విక్రయిస్తున్న మరో నిందితుడు హనుమాన్ల భాస్కర్ ను అరెస్టు చేసి విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్‌లోని కుంట్లూరు గ్రామం అబ్దుల్లాపూర్మెట్‌లో బయో ఉత్పాదకాలు తయారిముసుగులో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న శ్రీలక్ష్మీ బయోటెక్ కంపెనీపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు జరిపి కంపెనీ యజమాని మాడితాడి శేఖర్ రెడ్డి పోలీసులు అదుపులోకి తీసుకొని మూడు లక్షల 50 వేల విలువైన నకిలీ పురుగుమందులతో పాటు తయారీకి వినియోగించే సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయినవోలు మండలం నందనం గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గలైపోసాట్ అనే గడ్డి మందును విక్రయిస్తున్నట్లుగా పోలీసులకు అం దిన సమాచారం మేరకు నందనంలోని శ్రీ సోమేశ్వర ఎరువులు,పురుగు మందుల దుకాణంపై దాడులు నిర్వహించి సుమారు రూ.3.53 లక్షల నిషేధితగడ్డి మందును స్వాధీనం చేసుకోని ఇద్దరు నిం దితులను పోలీసులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.

రైతులు ఎరువు మందులపై అవగాహన పెంచుకోవాలి

రైతులు పురుగుమందులు కొనేటప్పుడు దగుడపల్లి తీసుకోవాలని నా సిరకం మందులు దుకాణం యజమానులు తక్కువ ధరకు అమ్ముతారని తక్కువ వస్తుందని నకిలీ మందులు కొనకూడదని కొనేముందు ఒకటికి రెండుసార్లు చూసి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని వ్యవసాయ అధికారులతో కూడా సంప్రదింపులు జరపాలని సూచించారు.

పోలీస్ అధికారులకు ప్రశంసలు..

గడువు తీరిన పురుగుమందులు విక్రయిస్తూ పోలీసులు చిక్కిన వారిలో సునావత్ వీరన్న (దస్రుతండా), ఇస్లావత్ వెంకటేష్ (నందిగామ, నల్లబెల్లి మండలం), ఏల సదాశివరెడ్డి (శ్రీనగర్‌కాలనీ, కరీంనగర్), కీజిగిరి రాజు (మహేశ్వరం, నర్సంపేట), రామచంద్రపురం, ఎడ్ల వీలందర్‌రెడ్డి, నరసింహుల పేట

నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న వారు...

హనుమాన్ల భాస్కర్ (ఉప్పరపల్లి), మాడితరి శేఖర్‌రెడ్డి (ఉప్పల్, హైదరాబాద్), భూక్య మాతరాథోడ్ (మహేశ్వరం, నర్సంపేట), తెలగ నారాయణ్ (కొత్తపేట, హైదరాబాద్), ఏదుల విష్ణువర్ధన్‌రెడ్డి (మేడ్చల్, హైదరాబాద్), వెలమ స్వపన్ కుమార్ (లోకేశ్వరం మండలం), బుర్ర ఎల్లాగౌడ్ (నందనం, హనుమకొండ)లు రైతులను మోసం చేస్తు నకిలీ గడువు తీరని పురుగుమందుల విక్రయాలకు పాల్పడుతున్న నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరచిన టాస్క్ ఫోర్స్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు మధుసూదన్, జితేందర్ రెడ్డి ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరావు, అల్లం రాంబాబు, బాబూలాల్ పవన్ కుమార్, పెండ్యాల దేవేంద ర్, ఎస్సైలు నరసింహారావు, వంశీకృష్ణ, శరత్‌కుమార్, లవన్‌కుమార్, హెడ్ కానిస్టేబుళ్ల అశోక్, స్వర్ణలత కానిస్టేబుల్ శ్రీనివాస్, ప్రభాకర్, దయాసాగర్ అబ్దు ల్లా రాజేష్ ,కిరణ్ ,బిక్షపతి ,రాజు శ్యాంసుందర్, సురేష్, మహబూబా బాషా, కరు ణాకర్, శ్రీధర్, సతీష్, రమేష్, నరేష్ ,నవీన్ కుమార్ శ్రీనివాస్ గౌతమ్ శ్రావణ్ కు మార్ నాగరాజు లను పోలీస్ కమిషనర్ అభినందించారు ఈ మీడియా సమావే శంలో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, నర్సంపేట ఏసీపీ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువు పొడిగించాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ఈనెల 30 వరకు పొడిగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీకేఎంయూ జిల్లా కార్యదర్శి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నివాసం, కులధృవీకరణ పత్రం, రిజిస్ట్రేషన్ పత్రాలు కావాల్సి ఉన్నందున, నిరుపేద ప్రజలకు సమయం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. రెండు రోజులలో ఈసర్టిఫికెట్ తయారు చేయడం సాధ్యం కాని పని అని ఇది కావాలనే రాష్ట్ర ప్రభుత్వం సమయాన్ని కుదించిందన్నారు. ఈపథకం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి పేద బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం అన్ని కుటుంబాలకు రిజిస్ట్రేషన్‌తో, సంబంధం లేకుండా ప్రతి ఇంటికి గృహలక్ష్మి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి: డీఈవో వాసంతి

నవతెలంగాణ-నల్లబెల్లి



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డీఈవో వాసంతి అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను వాసంతి ఆకస్మికంగా తనిఖీ చేసి ఎఫ్ ఎల్ఎన్ ట్రైనింగ్‌కు హాజరై తగు సూచనలు చేశారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీ లించారు. పిల్లలతో మాట్లాడి వంటలు ఎలా చేస్తున్నారు, రాగి జావా అంది స్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. మన ఊరు మనబడి వివ రాలు, పాఠశాల యొక్క స్థితి గతులను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సెం టర్ ఇన్‌ఛార్జ్ ఏ.రామస్వామి, ఆర్పీలు జి.భిక్షపతి, సతీష్, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సీ సిబ్బంది విజయ్‌కుమార్, సీఆర్‌పీ లక్ష్మీనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

సులభమైన విద్యా విధానమే ఎఫ్‌ఎల్‌ఎన్ లక్ష్యం

అకాడమిక్ మానిటరింగ్ అధికారి సారయ్య



నవతెలంగాణ-వర్ధన్నపేట

విద్యార్థులకు తెలుగు, గణితం, ఇంగ్లీష్ అక్షరాలు, పదాలు, అంకెలను సులభమైన పద్ధతుల ద్వారా బోధించి విద్యా స్థాయిని పెంచడమే ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమ లక్ష్యమని అకాడమిక్ మానిటరింగ్ అధికారి సారయ్య అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు, నోడల్ ఆఫీసర్ అడప సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణ తరగతులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా సారయ్య మాట్లాడుతూ ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమంతో విద్యార్థులకు ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి వరకు సులభమైన అంకెలు, పదాల ద్వారా సులభమైన పద్ధతిలో నేర్పించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు చిన్నతనం నుండి ఆంగ్ల భాష, గణితం పట్ల ఆసక్తిని పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. తరగతి గదిలో ఇంగ్లీషు వాతావరణం నెలకొనెలా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో మెళకువలు పాటిస్తూ పాఠ్యాంశాలను బోధించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాన్ని పెంచడం ఎఫ్‌ఎల్‌ఎన్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఓరిఎంటేషన్‌లో చేర్చుకున్న అంశాలన్నింటిని తరగతి గదిలో ప్రదర్శించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కెఆర్‌పి నాగేశ్వరరావు, ఎస్ఆర్‌జి ఏవీఎస్ చార్యులు, రిసోర్స్ పర్సన్ మహేశ్వర్‌నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సంగెం

మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతానికై ఎమ్మార్పీఎస్ యువసేన నాయకులు చాతాళ్ళ రమేష్ మాదిగ ఆధ్వర్యంలో నార్లవాయి గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా దామెర మనోహర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా మంద అశోక్, మొలుగూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా బర్లరవి, కోశాధికారిగా తాళ్లపల్లి సురేష్, అధికార ప్రతినిధిగా దామెరబాబు, ప్రచార కార్యదర్శి దామెర రవి, ఆర్గనైజర్‌గా మొలుగూరి అనిల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా రమేష్ మాదిగ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 3వ వారంలో జరిగే మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి రజితరమేష్, మొలుగూరి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు బర్ల మహేష్, ఎల్లయ్య, దామెర సుదర్శన్, నరేందర్, స్వామి, చిన్నపెల్లి వెంకటేష్, నమ్మిండ్ల రాజు, యాకయ్య, సారయ్య, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటలు పెంచే విధంగా రైతులను ప్రోత్సహించాలి


నవతెలంగాణ-సంగెం



గ్రామాలలో పండ్లతోటలు పెంచేవిధంగా రైతులను ప్రోత్స హించాలని అదనపు డీఆర్డిఓ వసుమతి ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. మంగళవారం ఆమె మండలంలోని ఆశాలపల్లి, గవిచర్ల, కాపులకనపర్తి గ్రామాలలో పర్యటించి హరిత హారంలో భాగంగా గ్రా మాల నర్సరీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు తగు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, క్షేత్రస్థాయి పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీలో పండ్ల తోటలు పెంచే విధంగా రైతులను గుర్తించే బాధ్యతలను ఫీల్డ్ అసిస్టెంట్లకు అప్పచెప్పారు. ఈనెల 15వ తేదీలోపు ప్రతి గ్రామంలో 10ఎకరాల పండ్ల తోటల పెంపకానికి రైతుల వివరాలను సేకరించాలని హుకూం జారీ చేశారు. లేనిఎడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీఓ బిల్లా లక్ష్మి, ఉపాధి హామీసిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొ న్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హన్మకొండలోని మర్కాజీ హైస్కూల్ ప్రభుత్వ పాఠశాల ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు మంగళవారం కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకొని అనుభూతులు పంచు కున్నారు. 25 సంవత్సరాల క్రితం చదువుకున్న మిత్రులు నేడు ఎంతో మంది ఆర్థికంగా విదేశాల్లో స్థిరపడి సంతోషంగా మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. ఈమీటింగ్‌లో తమకు విద్య నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా ఫ్రెండ్‌షిప్‌డే(స్నేహితుల దినోత్సవం) సందర్భంగా తామంతా కలిసినట్లు వరంగల్ ప్రెస్‌క్లబ్ ట్రెజరర్ అమర్ తెలిపారు. ఈకార్యక్రమంలో కిరణ్ సార ంగపాణి, సతీష్‌కుమార్, రాజ్‌కుమార్, ప్రవీణ్ కుమార్, విజయ్, రామకృష్ణ, సం తోష్, సంజయ్, సందీప్, అశోక్, తదితర మిత్రులు హాజరయ్యారు. ఈకార్య క్రమంలో తమకు విద్య బోధించిన గురువులను ఘనంగా సన్మానించుకోవాలని తీర్మానం చేసుకున్నారు.

అథ్లెటిక్స్‌లో బంగారు పథకం సాధించిన ఆర్‌డీఎఫ్ విద్యార్థి

నవతెలంగాణ-పర్వతగిరి



హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ నెల 7న రాష్ట్ర స్థాయి అథ్లె టిక్స్ క్రీడలు నిర్వహించారు. ఈఅథ్లెటిక్స్ పోటీలలో మండలం లోని కల్లెడ ఆర్‌డీఎఫ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఎస్.అక్షయ సీఈసీ సెకండ్ ఇయర్ (అండర్-18) రన్నింగ్ విభాగంలో 100 మీటర్స్‌లో గోల్డ్ మెడల్ సాధి ంచారు.వీరిని కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు, ఏఓ యాకా ంబ్రం,మూర్తి, భిక్షపతి, మహేందర్, మహిపాల్, అశోక్, శ్రీలత, లావణ్య, సత్య నారాయణ, మహేశ్, పీఈటీలు మౌనిక, కమలేశ్ అధ్యాపక బృందం అభి నందిచారు.

సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా హరికృష్ణ

నవతెలంగాణ-సంగెం

సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడసంఘం వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా మోడెం హరికృష్ణ గౌడ్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ గణపతి రాజ్‌గౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసం దర్భంగా హరికృష్ణగౌడ్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి కోసం పాటు పడతానని తనపై నమ్మకంతో వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా నియ మించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కె.వీరస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి పల్సం సోమన్న గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు నాగయ్యగౌడ్ జిల్లా కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

తహసీల్దార్‌ను సన్మానించిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

భీమదేవరపల్లి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటభాస్కర్‌ను మండల రేషన్ డీలర్లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తహసీల్దార్‌ను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సయ్యద్ చాంద్‌పాషా, కార్యదర్శి గాజుల సతీష్, రేషన్ డీలర్లు మార్పాటి మహేందర్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

బీఆర్ఎస్ పార్టీ సభ్యుల కుటుంబాలకు ప్రమాద బీమా భరోసా

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-కాజీపేట



దళితుల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ అన్నారు. కాజీపేట లోని అంబేద్కర్‌నగర్ లో అంబేద్కర్ ఆశయ సాధన కోసం అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్నటువంటి అంబేద్కర్ సంఘం కొన్ని నెలల క్రితం నుంచి అంబేద్కర్ భవన్ నిర్మించాలని కోరగా దాస్యం వినయ్‌భాస్కర్ మంగళవారం ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సోమిడి నందు పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో బాధిత కుటుంబాలకు పార్టీ తరపున మంజూరైన రూ.రెండు లక్షల ప్రమాద బీమా చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందని, అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అంబేద్కర్ నగరవాసుల కోరిక మేరకు అంబేద్కర్ భవన నిర్మాణం చేయడానికి అధికారులతో స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, భవనం ఏర్పాటయితే యువకులు, మహిళల శుభకార్యాల కోసం కమ్యూనిటీ హాల్ ఎంతగానో ఉపయోగపడుతుందని, 300 గజాలలో జీప్లస్ వన్ బిల్డింగ్ నిర్మాణం చేపడుతున్నామని, మహిళల కోసం స్వయం ఉపాధి కోసం అనేక కార్యక్రమాలను గ్రౌండ్ ఫ్లోర్‌లో చేపడతామన్నారు.మహిళల ఉపాధి కోసం కుట్టుమిషన్ కేంద్రం, పేపర్ బ్యాగులు, జూట్ బ్యాగుల తయారీ, స్వయం ఉపాధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని, యువకుల కోరకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ ఉపాధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇల్లు లేని పేదలకు ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కొరకు కృషి చేస్తామన్నారు, దళితుల కోసం దళిత బంధువులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి దళితుల అభివృద్ధికి పాటుపడుదామన్నారు. పార్టీ నాయకులు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా సోమిడి గ్రామానికి చెందిన బాదనపురి హరిప్రసాద్‌కి పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొంది ఉండగా మంజూరైన రూ.రెండు లక్షల చెక్కును బాధిత కుటుంబసభ్యులకు అందజేయడం జరిగిందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ సంఘ నర్సింగరావు, నాయకులు సుంచు కృష్ణ, కాటపురం రాజు, దువ్వ కనకరాజ్, ఎండి. సోనీ, సర్వర్, తేలు సారంగపాణి, నయీమ్ జుబేర్, పిట్టల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



ఆస్పత్రిలో సమస్యలపై సర్వే చేసిన సీపీఎం జిల్లా కమిటీ

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఎమ్మారై సేవలు అందకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించి రోగుల బాధలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు ఉన్న సమస్యలపై అధ్యయనం చేశారు అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో సమస్యలు తాండవం చేస్తున్నాయని అన్ని విభాగాల్లో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు ముఖ్యంగా ఎమ్మారై స్కానింగ్ మిషన్ కొత్తది వచ్చి రెండు నెలలు అవుతున్నా ఇంతవరకు ప్రారంభించకపోవడంతో పేదలు ఎమ్మారై కోసం బయటకి వెళ్తే రూ.వేలకు వేలు ఖర్చు చేసి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే ఎంఆర్ఐ స్కానింగ్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు రక్త పరీక్షలు బయటికి రాస్తున్నారని, స్ట్రెచర్లు, వీల్ చైర్లు లేక రోగులు నడుస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక్కో బెడ్‌పై ఇద్దరు పేషెంట్లను ఉంచుతున్నారని, సరైన పౌష్టికాహారం అందించడం లేదన్నారు. ఆస్పత్రిలో వైద్యులు సిబ్బంది కొరత వేధిస్తుందని ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆరూరి కుమార్, కె.రమేష్, శివ, విజయ్‌కుమార్, చారి, రంగరాజు, సరిత, నల్ల రేణుక, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేక అస్తిత్వ ఉద్యమం తెలంగాణ ఉద్యమం

నవతెలంగాణ-కెయుక్యాంపస్



ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేక అస్తిత్వ ఉద్యమం తెలంగాణా ఉద్యమం" అని హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ, విశ్రాంత చరిత్ర విభాగ ఆచార్యులు ఆచార్య అడపా సత్యనారాయణ అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన విశ్వవిద్యాలయా కామర్స్ కళాశాల సెమినార్ హాల్ లో నిర్వహించిన 11 వ డాక్టర్ కె.జయశంకర్ స్మారక ఉపన్యాసవ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి "ది తెలంగాణా ప్రాబ్లం: హిస్టారిక్ పర్స్పెక్టివ్ (The Telangana Problem : Historic Perspective)అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేశారు. గొప్ప మార్గ దర్శకుడు, ఆశావాది, దూరదృష్టి, కాల వ్యక్తి డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ అని కొని యాడారు, తన చిన్న తనం నుంచే తెలంగాణాకు జరుగుతున్నా అన్యాయం, ఇతరుల ఆధిపత్యాన్ని వ్యతిరేకించిన వ్యక్తి డాక్టర్ జయశంకర్ అన్నారు. తాను కన్నా తెలంగాణ 2014 సాక్షాత్కరించిందని అది చూడలేక పోయారని వాపోయారు, గత, ప్రస్తుత, భవిష్యత్ లను అంచనా వేసి తెలంగాణా ప్రజల్లో సాధికారతను నింపిన వ్యక్తి డాక్టర్ జయశంకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం అన్ని అస్తిత్వాలలో ఒక సర్వజనీయత కలిగి ఉందన్నారు. తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్, డాక్టర్ కె.జయశంకర్ మెమోరియల్ ట్రస్ట్ సెక్రటరీ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ ట్రస్ట్ స్థాపన, అందుకు సహకరించిన పెద్దలు, చేపట్టిన కార్యక్రమాలు వివరించారు, ఇప్పటి వరకు 10 స్మారక ఉప న్యాసాలు నిర్వహించినట్లు ఇందులో దేశంలోని ప్రముఖ వ్యక్తులను పిలించి వివిధ సామాజిక, ప్రస్తుత అంశాల పై ఉపన్యాసాలు చేపించినట్టు, 11 వ స్మారక ఉపన్యాసం నేడు నిర్వహిస్తునట్టు తెలిపారు. మాజీ ఉపకులపతి, డాక్టర్ కే.జయ శంకర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఆచార్య ఎన్.లింగ మూర్తి మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ సేవలను కొనియాడారు. మాజీ రిజిస్ట్రార్, డాక్టర్ కె.జయ శంకర్ మెమోరియల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ ఆచార్య ఎ.శంకరయ్య. డాక్టర్ కె జయశంకర్‌లు తన అనుభవాలను పంచుకున్నారు, సభ అధ్యక్షత వహించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం లోని హ్యుమానిటీస్ బిల్డింగ్ డాక్టర్ కె.జయశంకర్ బిల్డింగ్‌గా నామమకరణం చేస్తామన్నారు. డాక్టర్ జయశంకర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తామన్నారు. అన్ని స్మారక ఉపన్యాసాలను పుస్తక రూపంలో తీసుకోని వస్తామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస్ వందన సమర్పణ గావించారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పద్విరాజ్ సభ వేదిక పైకి అతిథులను ఆహ్వానించారు. డాక్టర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. బోధనా, బోధనేతర సిబ్బ ంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు, డాక్టర్ జయశంకర్ ట్రస్ట్ స భ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నెక్కొండ



నర్సంపేట శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన నాలుగవ వార్డ్ మెంబర్ పిట్టల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ కాం టెస్టెడ్ వార్డ్ మెంబర్ దొమ్మటి అశోక్, చుక్క మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలువాది కొమ్మాలు, కాంగ్రెస్ యూత్ నాయకులు కీర్తి రాజశేఖర్, కొత్తపెల్లి రాజకుమార్‌లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, రెడ్లవాడ పీఏసిఎస్ చైర్మన్ జలగం సంపత్ రావు, మండల యూత్ అధ్యక్షుడు మేకల వంశీకృష్ణ, సూరిపల్లి సర్పంచ్ గీత భాస్క ర్, మాజీ సర్పంచ్‌లు గాదె భద్రయ్య, మారంపల్లి కొమ్మాలు, పార్టీ అధ్య క్షులు చార్ల సుధీర్ రెడ్డి, మండల నాయకులు బక్కి కుమారస్వామి, మండల బీఆ ర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ మాతంగి రాజు, కాట భాస్కర్ తది తరులు పాల్గొన్నారు.

ఆదాయం ఫుల్.. కనీస సౌకర్యాలు నిల్..

నవతెలంగాణ-నెక్కొండ



అధికారులు సంపద మాత్రమే పట్టించుకుంటారా, ప్రజల ఇబ్బందులు పట్టించుకోరా అని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జీఎంపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మండిపడ్డారు. జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం నెక్కొండ మండల కేంద్రంలోని అంగడిని పరిశీలించి స్థానిక సమస్యలను, మూగజీవాల అమ్మకం, కొనుగోలుదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంగడి ద్వారా రూ.40 లక్షలు గ్రామపంచాయతీకి ఆదాయం వస్తున్నా కనీసం తాగునీరు, మూత్ర శాలలు,మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. ఆదాయం పెద్ద మొత్తంలో వచ్చినా సౌకర్యాలు మాత్రం శూన్యమన్నారు.తక్షణమే అంగడిలో కనీస సౌకర్యాలు కల్పించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు, స్థానిక సమస్యలపై రాష్ట్ర కమిటీ ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి అంగడి అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు కోసం పోరాటం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కంచ ఐలయ్య, కొల్లూరి మల్లయ్య, కాలే కొమురయ్య, వడ్డే రవి, కుక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.

బోధనాభ్యసన ప్రక్రియలో అభ్యాస దీపికలు ఎంతో ఉపయోగం

నవతెలంగాణ-ఐనవోలు



ఐనవోలు ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న తొలిమెట్టు గణిత శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో మమేకమై ఉపాధ్యాయులను ఉద్దేశించి మండల నోడల్ ఆఫీసర్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ పాఠ్య ప్రణాళిక బోధనాభ్యాసన ప్రక్రియలో అభ్యాస దీపికలు, టిఎల్ఎం ఎంతో ఉపయోగకరమని, ఉపాధ్యా యులు ప్రతి పీరియడ్ కు ప్రణాళిక రూపొందించి దానికనుగుణంగా విద్యా బోధన చేసి విద్యార్థులలో తగిన సామర్థ్యాలు పెంపొందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐనవోలు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక శ్రీహ ర్షుడు, రిసోర్స్ పర్సన్‌లు బాలోజు బ్రహ్మచారి, చిదురాల శ్రీనివాస్, చుంచుకాల లింగారావు, మాచవరపు మధుకర్, సీఆర్‌పీ రేవతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

జడ్పీ పాఠశాల నందు ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ ఆఫీసర్ డాక్టర్ తాళ్లపల్లి రమేష్, ఐనవోలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక శ్రీహర్షుడు యుఎస్‌పీసీ జిల్లా స్టిరింగ్ కమిటీ బాధ్యులు తంగెళ్ల సుదర్శనం, సిఎస్ఆర్ మల్లిక్, చుంచుకాల లింగారావు, భీమల్ల సారయ్య, కట్ట మహేందర్ రెడ్డి, బాలోజు బ్రహ్మాచారిల ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బి.మాధవి, విజయభాస్కర్‌రెడ్డి, పరమేశ్వర్, మాచవరపు మధుకర్, బ్రహ్మాచారి, సిహెచ్.శ్రీనివాస్, వెంకటరమణ, సురేఖ, రజిత, యాదయ్య, మురహరి, వెంకటయ్య, రఫీ మొదలగువారు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పైఅవగాహన

నవతెలంగాణ-సంగెం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపైన అవగాహన కార్యక్రమం బ్రాంచ్ మేనేజర్ అనిల్ అధ్యక్షతన సంగెం గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరల్డ్ ఉమెన్ బ్యాంకింగ్ అధికారి అజయ్ సింగ్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా, ప్రధానమంత్రి జీవన్ సురక్ష భీమా అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి పథకం, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు ఖాతాదారులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రీజినల్ ఆఫీస్ నోడల్ అధికారి రవివర్మ, స్థానిక సర్పంచ్ గుండేటి బాబు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కందగట్ల నరహరి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, లీడ్ బ్యాంక్ కౌన్సిలర్ టి.భాస్కరాచారి, సెర్ప్ ఏపిఎం డి.కిషన్, సెర్ప్ సీసీలు సురేశ్, కుమారస్వామి, బ్యాంకు మిత్రలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దామర గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై గోదారి రాజ్‌కుమార్ తెలిపిన వివ రాల మేరకు దామర గ్రామానికి చెందిన గండికోట సమ్మయ్య మద్యానికి బానిసై ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిపారు. అతనికి భార్య, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఒంటరి జీవితం భరించలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఒంటరి జీవితం భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జీలుగుల గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై గోదారి రాజ్‌కుమార్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు పెద్ది రాజిరెడ్డి(66) భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారులకు పెళ్లి చేసుకుని స్థిరపడ్డారు. రెండు నెలల క్రితం భార్య శశిరేఖ అనారోగ్యంతో మృతి చెందింది. రెండు నెలలపాటు మానసికంగా ఇబ్బంది పడి ఒంటరిగా జీవించలేనని, ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి చనిపోయాడు. కుమారుడు రామిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

క్రిమిసంహారక మందు తాగి వ్యక్తి మృతి

నవతెలంగాణ-రాయపర్తి



అనారోగ్యం కారణంగా విపరీతమైన కడుపు నొప్పితో బాధపడుతున్న వ్యక్తి వ్యవసాయ క్రిమిసంహారక మందు తాగి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే స్థానిక ఎస్సై విజయ్ కుమార్ కథనం మేరకు మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన గుడి లక్ష్మారెడ్డి(57) గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో కడుపు నొప్పి బాధతో ఎప్పుడూ ఇబ్బంది పడేవాడు. గత సోమవారం సాయంకాల సమ యంలో గ్రామ సమీపంలోని బండ్లకుంట వద్దకు వెళ్లి క్రిమిసంహారక మందు తాగి ఆపరస్మారక స్థితిలో పడిపోయి ఉండగా అటుగా వెళుతున్న గుడి మైబ్‌రెడ్డి చూసి ఇంటికి తీసుకువెళ్లగా అప్పటికే లక్ష్మారెడ్డి మృతి చెందాడని వివరించారు. మృతుడి కుమారుడు గుడి రాజేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు.

భర్త మందలించాడని భార్య ఆత్మహత్య

నవతెలంగాణ-ఆత్మకూర్

కొడుకును కొట్టడంతో చూసిన భర్త భార్యపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో మనస్థాపానికి గురైన భార్య గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెంచికలపేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట మండలం పాత మగ్దంపురం గ్రామానికి చెందిన మచ్చిక స్వామి కూతురు ప్రియ(22) 2017లో ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన బూరుగు కిషోర్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి 2018లో కుమారుడు సాయిదీక్షిత్ జన్మించారు. అప్పటినుండి ఎంతో అన్యోన్యంగా ఉంటున్న దంపతుల మధ్య సోమవారం ఉదయం ప్రియ తన కుమారుడైన దీక్షిత్‌కు అన్నం తినిపిస్తుండగా తినకపోవడంతో దీక్షిత్‌ను ప్రియ కొట్టారు. అది చూసిన భర్త కిషోర్ ఆగ్రహించడంతో మనస్థాపానికి గురైన ప్రియ ఇంట్లోనే గడ్డి మందును తాగడంతో భర్త చుట్టుపక్కల వారు చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. మృతురాలి తండ్రి మచ్చిక స్వామి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజేష్‌రెడ్డి కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల వెల్లువ

నవతెలంగాణ- శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకంలో రూ.మూడు లక్షలు అందజేస్తామని ప్రకటించడంతో నిరుపేదలు ఉరుకుల పరుగుల మీద మంగళవారం జిరాక్స్ సెంటర్‌ల వద్దకు చేరుకున్నారు. గృహలక్ష్మి పథకంపై సోషల్ మీడియాలో జోరుగా ప్రసారం సాగడం, ఈ నెల 10 వరకే చివరి గడువు అని తెలియడంతో ఇల్లు లేని వారు, ఇండ్లు ఉన్న వారు కూడా ఉరుకుల పరుగుల మీద జిరాక్స్ సెంటర్‌ల వద్దకు చేరుకొని దరఖాస్తు ఫారం పూరించి, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులను అందజేశారు. మండలంలో ఎక్కడ చూసినా కూడా గృహలక్ష్మి పథకంపై ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ నిర్వాకం

కంపోస్ట్ ఎరువులలో గాజు పెంకులు మొలలు

ఎరువు చల్లిన కూలీల చేతులకు గాయాలు



నవతెలంగాణ-శాయంపేట

రతులకు సాగు చేసే పంట క్షేత్రాలలో భూసారం పెంపొందించడానికి, అధిక దిగుబడులు సాధించడానికి ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో అందజేసిన కంపోస్ట్ ఎరువులను జల్లెడ పట్టకుండా రైతులకు సరఫరా చేయడంతో కంపోస్ట్ ఎరువులలో గాజు పెంకులు, మొలలు వచ్చాయి. ఇవి గమనించకుండా రైతులు కంపోస్ట్ ఎరువులను పంట క్షేత్రంలో కూలీలతో చల్లించడంతో కూలీల చేతులకు గాయాలయ్యాయి. రైతుల కథనం ప్రకారం మండల కేంద్రంలో మారి స్వచ్ఛంధ సంస్థ అనుబంధంగా ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతుంది. ఈసంస్థ వరంగల్ మున్సిపాలిటీ నుండి వేస్టేజీని సిటీ కంపోస్ట్ ఎరువులుగా మూడు లారీలలో మండలంలోని గంగిరేణిగూడెం గ్రామానికి తీసుకువచ్చారు. వీటిని జల్లెడ పట్టి వేస్టేజీని తొలగించి ఎరువులను మాత్రం గన్నీ సంచులలో నింపి రైతులకు కంపోస్ట్ ఎరువులుగా సరఫరా చేయాల్సి ఉంది. అలాకాకుండా సిటీ నుండి వచ్చిన కంపోస్ట్ ఎరువులను డైరెక్ట్‌గా బస్తాలలో నింపి మండలంలోని గట్లకానిపర్తి, జోగంపల్లి, సూరంపేట, గంగిరేణిగూడెం, కొత్తగట్టు సింగారం, కాట్రపల్లి గ్రామాలలోని రైతులకు ఒక్కొక్క బస్తాను రూ.150 చొప్పున ప్రజ్వల్ కంపెనీ విక్రయించింది. కొనుగోలు చేసిన రైతులు కంపోస్ట్ ఎరువులను కూలీలతో పంట క్షేత్రంలో చల్లించగా కంపోస్టు ఎరువులలో ఉన్న గాజు పెంకులు, మొలలతో కూలీల చేతికి గాయాలయ్యాయి. పంట క్షేత్రంలో చల్లిన కంపోస్ట్ ఎరువులలో వచ్చిన గాజు పెంకులను గమనించక రైతులు నడవడంతో రైతుల పాదాలకు గాజు పెంకులు గుచ్చుకొని గాయాలపాలయ్యారు. ఈపరిస్థితిని తెలుసుకున్న కూలీలు కూడా పంట క్షేత్రంలో కూలీ పనికి రామని చెబుతున్నట్లు రైతులు తెలపడం గమనార్హం. కంపోస్ట్ ఎరువులలో గాజు పెంకులు వచ్చాయని తెలుసుకున్న రైతులు ఎరువుల బస్తాలను పక్కన పడేశారు. వాటిని కంపెనీ తిరిగి తీసుకొని తమ డబ్బులు తమకు ఇప్పించాలని జోగంపల్లి గ్రామానికి చెందిన రైతులు స్వర్గం రాజమౌళి, ఏదుల గంగయ్య, పల్లెబోయిన భాస్కర్, రఘురాంలు వేడుకుంటున్నారు. ఒక కిలో ఎరువులను జల్లెడ పట్టగా పావు కిలో సీసపు ముక్కలు వచ్చినట్లు రైతులు తెలిపారు. రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్న కంపెనీ యజమాన్యంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు. ఇదే విషయమై కంపెనీ పీయూ మేనేజర్ అక్కల రమేష్‌ను వివరణ కోరగా కంపోస్ట్ ఎరువులను సన్న జల్లెడతో పట్టగా ఎరువులు రాలకపోవడంతో, పౌల్ట్రీ ఫారం జాలితో పట్టడం వల్ల గాజు పెంకలు వచ్చినట్లు తెలిపారు. దానికి నివారణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
జనగామ, మహబూబాబాద్
బుధవారం 09 ఆగస్ట్ 2023

విద్యా ప్రమాణాల మెరుగుకై తొలిమెట్టు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

విద్యాప్రమాణాల పెంపు, గుణాత్మమైన మార్పు కోసం విద్యార్థులు కనీస సామర్థ్యాలను సాధించే ఉద్దేశ్యంతో రూపొందించబడిన కార్యక్రమం తొలిమెట్టు అని డీఈవో రాము అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎఫ్‌ఎల్‌ఎన్ మండల స్థాయి శిక్షణా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. 1నుంచి 5వ తరగతి వరకూ బోధించే ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న తొలిమెట్టు శిక్షణా తరగతుల్లో విద్యార్థులు వర్క్ బుక్ ఎలా వినియోగించాలో తెలుపుతూ, శిక్షణ పొందిన అంశాలను ఉపాధ్యాయులు తరగతి గదిలో ప్రయోగించి విద్యార్థుల్లో చదివే సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ ఉపేందర్ రావు, ఏఎంఓ శ్రీనివాస్, జిల్లా అబ్జర్వర్ రఘు, జీసీడీఓ గౌసియ బేగం, డీసీఈబి సెక్రటరీ చంద్రభాను, అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, ఎమ్మార్సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ శాఖ ద్వారా జాతీయ జెండాల విక్రయం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా జండా ఉత్సవాలను ప్రారంభించామని, అందులో భాగంగా పోస్టల్ శాఖ ద్వారా జాతీయ జెండాలను విక్రయించనున్నట్లు ఆ శాఖ జనగామ పర్యవేక్షకురాలు మూల రమాదేవి చెప్పారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో రమాదేవి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో జాతీయ జెండాలను 25 రూపాయలకు విక్రయించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోని పోస్ట్ ఆఫీస్‌లో ప్రజలకు అందుబాటులో జాతీయ జెండాలు అమ్మకానికి సిద్ధంగా ఉంచినట్లు ఆమె చెప్పారు. జెండాలు కావలసినవారు ఆన్లైన్ ద్వారా ఆర్డర్ చేయొచ్చని, వారికి ఏరియా పోస్ట్ ఆఫీస్ ద్వారా డెలివరీ చేస్తారన్నారు. విద్యాసంస్థలు, ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలలో ఎక్కువ మొత్తంలో జెండాల అవసరం ఉన్నవారు తమ దగ్గరలోని పోస్ట్ ఆఫీస్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ హెడ్ పోస్ట్ మాస్టర్ శ్రీ బ్రహ్మేశ్వర్ సింగ్, అజయ్, యాదగిరి, రఘువరన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థికి మెరుగైన విద్య అందించాలి

రాష్ట్ర విద్యా పరిశీలకులు ఉపేందర్



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రతి విద్యార్థినీ, విద్యార్థికి మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర విద్య పరిశోధన పరిశీలకులు ఉపేందర్ సూచించారు. మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ నోడల్ అధికారి నారబోయిన యాకయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్న ఎఫ్‌ఎల్‌ఎన్ (ఇంగ్లీష్)ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో అనుభవం, శిక్షణ కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలని కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల స్థాయికి తగ్గట్టుగా విద్య బోధన చేసినప్పుడే విద్యార్థికి మెరుగైన విద్య అందుతుందని తెలిపారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు వర్క్ బుక్ ద్వారా కూడా బోధించుట వలన ఎక్కువ జ్ఞాపకం ఉంటుందని వివరించారు. విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును మార్చేందుకు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్,జిల్లాపరిశీలకులు బుస్సారి రఘూజీ, ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణ ఇంచార్జ్ పోతుగంటి నర్సయ్య, ఉపాధ్యాయ బృందం, ఎంఆర్సి సిబ్బంది రమేశ్, కిషన్, సరేష్, అరుణ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రేమ్ కుమార్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా బెజ్జం ప్రేమ్ కుమార్‌ను నియమించినట్లు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ టి.లక్ష్మీనరసింహరావు, ఆర్సీ డాక్టర్ వి.శారద, డాక్టర్ వి.సుధాకర్‌లు మంగళవారం ప్రకటించారు. ఈ కమిటీ కార్యదర్శిగా పరాంకుశం శ్రీహరి కోశాధికారిగా శామకూరి నర్సయ్యలను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఏడాది మెరుగైన సేవా కార్యక్రమాలుచేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించినందుకు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె.చంద్రశేఖర్, ఫాస్ట్ జెడీస్‌లు, ఫాస్ట్ ప్రెసిడెంట్లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఛలో హైదరాబాద్‌కు సంపూర్ణ మద్దతు

టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్



నవతెలంగాణ-బయ్యారం

టీఎస్.సీపీఎస్‌ఈయు ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణ తరగతులలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి టిఎస్ టిటిఎఫ్ తరుపున పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల వెంటనే చేపట్టాలని, ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరికి తక్షణమే ఏహెచ్‌ఆర్‌ఎస్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రంగన్న, రాష్ట్ర కార్యదర్శి రవీందర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు భద నాయక్, రామారావు, రవిందర్, కిరణ్ సింగ్, భాస్కర్, బాలాజీ, శ్రీకాంత్, వెంకన్న, కస్న, శ్రీను, వెంకటేష్, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

జహీర్ అలీ ఖాన్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-జనగామ

పౌరహక్కుల పరిరక్షణోద్యమ నాయకులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు, గొప్ప ప్రజాస్వామికవాది, సియాసత్ ఉర్దూ దినపత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్ ఆకస్మిక మృతి పట్ల జనగామ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి, కార్యదర్శి సురిగెల బిక్షపతి యాదవ్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెంటర్ వద్ద జహీర్ అలీ ఖాన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ వెంకట స్వామి,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు కేమిడీ ఉపేందర్, ఉపాధ్యక్షులు ఏజాజ్, జంపాల శ్రీను, జమాల్ షరీఫ్, సద్దానపు భాస్కర్, జైపాల్ రెడ్డి, మని, రవీందర్, అజీమ్, ఫైసల్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలను సకాలంలో చెల్లించాలి


గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ సింధూష



నవతెలంగాణ-పాలకుర్తి

బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందిన రైతులు సకాలంలో పంట రుణాలను చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ బాదం సింధూష రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని తొర్రూరులో పంట రుణాలు, ముద్ర రుణాలు బకాయి ఉన్న లబ్ధిదారులతో మాట్లాడారు. పంట, ముద్ర రుణాలు పొందిన రైతులు లబ్ధిదారులు గడువులోగా రుణాలు చెల్లించకుంటే అధిక వడ్డీ చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. అధిక వడ్డీతో రైతులు, లబ్ధిదారులు నష్టపోతున్నారన్నారు. పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతు పంట రుణాలను సకాలంలో చెల్లించుకునే విధంగా రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. రుణమాఫీ పేరుతో రైతులు పంట రుణాలను చెల్లించలేదని రెన్యువల్ చేయించుకోలేదని తెలిపారు. పంట రుణాలు రెన్యువల్ చేయించుకోకపోవడంతో రెండు కోట్ల బకాయి పాలకుర్తి బ్రాంచ్‌కి ఉందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2018 వరకు పంట రుణాలు పొందిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని, రుణమాఫీ వర్తించినప్పటికీ పంట రుణాలు చెల్లించాలని, రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు పెద్దూరి స్రవంతి, విజయభాస్కర్, రైతులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ, ప్రైవేటు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో గూడ్స్ డ్రైవర్ల పొట్ట కొట్టే పోర్టర్ యాప్ రాపిడో బైక్ యాప్ రద్దు చేయాలని పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఎస్.వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచే రవాణా రంగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల రోజు రోజుకి ఇబ్బందుల్లోకి నెట్టివేయబడుతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారని, వీరంతా రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వెంటనే వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేయాలని, పెరిగిన పెనాల్టీలను తగ్గించాలన్నారు. అర్హులైన ప్రతి రవాణా రంగ కార్మికునికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి లేదా స్థలమిచ్చి 5 లక్షల రూపాయలు కట్టుకోవడానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో ప్రవేట్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా అధ్యక్షులు గాడిపెల్లి శ్యామ్, పట్టణ కార్యదర్శి తోట శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొండవిక్రమ్, చారు ఆజాద్, రమేష్, బానోత్ శ్రీనివాస్, అలవాల మధు, షేక్ రంజాన్, తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు ప్రక్రియలో ...

గడువు పెంచాలని దరఖాస్తుదారుల వేడుకోలు

దరఖాస్తుదారుల గందరగోళం



నవతెలంగాణ-గార్ల

గతతొమ్మిది ఏండ్లుగా ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కట్టుకోవటానికి లబ్ధిదారులకు ప్రభుత్వం తీపి కబురు అందించిన సంగతి తెలిసిందే. సుమారుగా రెండు నెలల క్రితం ప్రభుత్వం గృహలక్ష్మీ పథకాన్ని ప్రవేశ పెడుతూ విధివిధానాలు ఖరారు చేయడంతో మండలంలో దరఖాస్తు ప్రక్రియ వేగంగా ప్రారంభం కాగా తహశీల్దారు, మండల పరిషత్ కార్యాలయంలో గృహలక్ష్మి పథకం క్రింద దరఖాస్తు స్వీకరణకు ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కానీ ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం మండలంలో సుమారుగా 2 వేల మందికి పైగా ఉన్న లబ్ధిదారులను అయోమయానికి గురి చేస్తుందని దరఖాస్తు దారులు ఆరోపిస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణానికి కావలసిన డాక్యుమెంట్లు, ప్రభుత్వం ఆగస్టు 10వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని గడువు విధించడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ డాక్యుమెంట్లతో ఇక్కట్లు...

గృహలక్ష్మీ పథకం క్రింద ప్రభుత్వం 3 లక్షల రూపాయలను మూడు దశలలో అందించేందుకు విధివిధానాలు ఖరారు చేయడం జరిగింది.ఈ పథకం క్రింద అర్హులైన వారు దరఖాస్తుతో పాటు ఖాళీ స్థలం రిజిస్ట్రేషన్ ఉండాలని నిర్ణయించడంతో మండల కేంద్రంతో పాటు మారుమూల గ్రామీణ ప్రాంతాలలో తాత ముత్తాతల కాలం నుండి వారసత్వ సంపదగా వస్తున్న ఇంటి స్థలాలకు డాక్యుమెంట్లు లేకపోవడం, ఖాళీ స్థలం ఉన్నప్పటికీ పంచాయితీలలో రిజిస్ట్రేషన్ కాకపోవడం సమస్య గా మారింది. కార్డు కలిగి ఉమ్మడి కుటుంబంలో కలిసి ఉండి, కరెంటు బిల్, ఇంటి పన్ను రశీదులు కొంత మందికి గృహిణి పేరు మీద లేకపోవడంతో అయోమయానికి గురవుతున్నారు. ఇది ఇలా ఉండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అనేక మందికి రేషన్ కార్డులు సైతం ఇవ్వకపోవడం వలన మండలంలో వందలాది బడుగు, బలహీన వర్గాలకు చెందిన లబ్ధిదారులు గృహలక్ష్మి పథకం అందని ద్రాక్షగా మారనుంది. దీనికి తోడు ఆధార్, ఆహార భద్రత కార్డు, కులం, ఆదాయం, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు దరఖాస్తుతో పాటు సమర్పించాల్సి ఉంటుంది.

10 వరకే డెడ్ లైన్ ఆశావహులలో అయోమయం

అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా ప్రభుత్వం దరఖాస్తు స్వీకరణకు విధించిన ఆగస్టు 10వ తేదీ ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దరఖాస్తులు ఎక్కడ దొరుకుతాయో తెలియని పరిస్థితి ఏర్పడగా, కుల, ఆదాయం ధృవీకరణ పత్రాలు అడుగుతుండగా ఇవి లేని మహిళలు వాటి కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల తరువాతనే తమ చేతికి వస్తాయని లబ్ధిదారులు అంటున్నారు.ఇంత తక్కువ సమయంలో దరఖాస్తులు చేసుకోవాలంటే వీటన్నంటిని ఎలా పొందాలని వాపోతున్నారు. ఇదిఇలా ఉండగా కొంత మంది ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, మరి కొంత మంది నేరుగా అధికారులకు ధరఖాస్తులు అందించాలని అంటుండగా ధరఖాస్తు దారులు గందరగోళానికి గురవుతున్నారు.పైగా మండలానికి ఇటీవల నూతనంగా తహశీల్దారు,డిప్యూటీ తహశీల్దారు లు రావడం,విఆర్ఏల వ్యవస్థ రద్దు కావడం, రెవెన్యూ సిబ్బంది పూర్తి స్థాయిలో లేకపోవడం వలన అవసరమైన పత్రాలు నిర్ణీత సమయానికి రాలేకపోతే గృహలక్ష్మీ లబ్ధి పొందలేమని ఇండ్ల దరఖాస్తు దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గృహలక్ష్మి పథకం క్రింద దరఖాస్తు స్వీకరణకు గడువు పెంచాలని ఆశవాహులు అధికారులను కోరుతున్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచాలి :
కందునూరి శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి



గృహలక్ష్మి పథకం దరఖాస్తు చే సుకునే దరఖాస్తు దారులు కుల, ఆదాయం సర్టిఫికేట్‌లు జత చేయాల్సి ఉందని అవిపొందడానికి సమయం పడుతుందని, గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యులకు పూర్తి అవగాహన లేకపోవడం, దరఖాస్తుకు రేపే చివరి గడువు కావడంతో లబ్ధి పొందడానికి అవకాశం లభించదు. ప్రభుత్వం దరఖాస్తు తేదీ పొడిగించాలి.

అర్హులైన వారందరికీ ఇవ్వాలి : మాలోత్ వెంకట్ లాల్, ముల్కనూరు ఎంపీటీసీ



ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వలన ఈ కాలంలో పెళ్ళి అయిన ప్రతి కుటుంబానికి గృహలక్ష్మి క్రింద ఇండ్లు మంజూరు చేయాలి, ఖాళీ స్థలం ఉండి డాక్యుమెంట్లు లేకపోవడం, ఇంటిపన్ను, కరెంటు బిల్‌లు ఉమ్మడి కుటుంబంలో కలిసి ఉన్న గృహిణిల పేరిట లేకపోవడం సమస్యగా ఉంది.

దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

'గృహలక్ష్మి' పథకం అమలులో భాగంగా అర్హులు ఈ నెల 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీలోపు వచ్చిన దరఖాస్తుల జాబితాను రూపొందించి, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయి విచారణ చేపడతామన్నారు. అనంతరం ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఆహార భద్రత కార్డు ఉన్న వారికి, సొంత ఇల్లు లేని వారికి, ప్రభుత్వ జీవో 59 కింద లబ్ధి పొందని వారిని ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఈనెల 25 వరకు లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి మధ్యవర్తులు నమ్మి మోసపోవద్దని స్పష్టం చేశారు.

గృహలక్ష్మి పథకంపై అధికారులు స్పందించాలి : వ్యకాస

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గృహలక్ష్మి పథకంపై అధికారులు తక్షణమే స్పందించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంపీటీసీ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం చిల్పూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక చేసి మూడు లక్షల రూపాయలను ఇస్తుందనే ప్రకటనతో చాలామంది ప్రజలు నాయకులు, అధికారుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తు, సరైన వివరాలు తెలియక గందరగోళానికి గురి అవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వాటిపైన స్పష్టమైన ప్రకటన చేసి గ్రామాల్లోనే దరఖాస్తు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈనెల పదిలోగా దరఖాస్తు చేసుకోండి :
మున్సిపల్ కమిషనర్ పి. సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులు ఈనెల10వ తేదీలోగా గృహలక్ష్మికి సంబంధించిన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సరస్వతి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో గృహలక్ష్మికి సంబంధించిన ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సొంత జాగా ఉండి ఇల్లు కట్టుకునే వారికి సంబంధించిన దరఖాస్తుల కోసం ప్రభుత్వం డెడ్లైన్ విధించిందనారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సరస్వతి కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు రాంబాయి, వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, కల్పించాలి

సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజ్





నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె మంగళవారం 34వ రోజుకు చేరిన సందర్భంగా దీక్షను సిఐటియు మండల కార్యదర్శి, జల్లే జయరాజ్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం, వస్తే మా బతుకులు బాగుపడతాయని, ఉద్యమంలో స్వరాష్ట్రం కోసం ముందు వరుసలో నిలబడి పోరాటాలు చేశామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్నా బ్రతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు మేమే ఎక్కువ వేతనాలు ఇస్తున్నామని చెప్తున్నటువంటి ప్రభుత్వం, పక్క రాష్ట్రంలో పదివేల జీతం కంటే ఎక్కువనే ఇస్తున్నారని, అదే తెలంగాణలో నెలకు రూ.8500/ఇస్తూ,గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు మాత్రం ఎన్ని లక్షల, జీతం అయినా పెంచుకోవచ్చు, కానీ కార్మికుల వేతనాల కాడికి వచ్చేసరికి చూస్తాం, చేస్తాం అని బెదిరింపులకు గురి చేస్తూ, వారిని మభ్యపెడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర, ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం నెలకు రూ. 19500 /లు ఇవ్వాలి డిమాండ్ చేశారు. కేంద్ర, ప్రభుత్వ ప్రజా, కార్మిక,ఉద్యోగ వ్యతిరేక విధానాలపై బుధవారం రోజున తహసిల్దార్, ఆఫీస్ ముందు జరిగే ధర్నాను అన్ని కార్మిక సంఘాల, జేఏసీ, నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మట్టి కృష్ణ, గ్రామపంచాయతీ కార్మికుల మండల ఉపాధ్యక్షురాలు బిర్రు, కనకలక్ష్మి, గ్రామపంచాయతీ కార్మికులు యాకమ్మ ,యేసు నాగన్న డి.శ్రీను, బి.వెంకన్న, రుక్కయ్య జె.ఎల్లయ్య డి.వెంకన్న వెంకటయ్య, జి.చంద్రకళ, సునీత, లక్ష్మి, మరియమ్మ, అలివేల, సూరమ్మ, సరిత, కవిత, సుగుణ, యాకమ్మ ఉపేంద్ర, లాలియా తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : సమ్మెలో భాగంగా 34వ రోజు నిరసన తెలిపారు.తమ న్యాయమైన కోరికలు ప్రభుత్వం తీర్చే వరకు సమ్మె కొనసాగుతుందని గ్రామపంచాయతీ ఉద్యోగులు స్పష్టం చేశారు. మంగళవారం నాటికి సమ్మె 34 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా జిపి ఉద్యోగులు వినూత్న నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని పంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని కారోబార్,బిల్‌కలెక్టర్లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకుడు శ్రీనివాస్, కారోబార్లు ప్రభాకర్, రాజు,నాగయ్య,బాబుగౌడ్, శ్రీనివాస్, చంద్రశేఖర్,నరసయ్య, లలిత,అంజి, లచ్చమ్మ అశోక్, దయాకర్, కష్టయ్య, దేవయ్య, కర్నాకర్ వెంకటేష్ పాల్గొన్నారు.

రెండవ విడత గొర్రెల పంపిణీకి

కసరత్తు ప్రారంభించాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

రెండవ విడత గొర్రెల పంపిణీకి ప్రక్రియ ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో భాగంగా చేపడుతున్న 2వ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం తీరుతెన్నులను కలెక్టర్ పశుసంవర్ధక అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 12109 గొర్రెల యూనిట్స్‌కు సంబంధించి 1261 లబ్ధిదారులకు యూనిట్స్ ఎంపిక చేసి 794 మందికి గ్రౌండింగ్ చేసినట్లు పశుసంవర్ధక శాఖ అధికారి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకునేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.యూనిట్ సేకరణకు అధిక మొత్తంలో బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి రోజు 24 యూనిట్స్ కొనుగోలు చేయగలిగితే నెలకు 500 నుండి 600 వరకు చేయడం ద్వారా ఫలితాలకు చేరువ కాగలుగుతారన్నారు. ముందుగా ప్రాధాన్యత నిచ్చే గ్రామాలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో కేటాయింపులు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, అధికారులు పాల్గొన్నారు.



కురవి మండల సీపీఎం కార్యాలయ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-మహబూబాబాద్

కురవి మండల కేంద్రంలో సీపీఎం పార్టీ కార్యాలయాన్ని 11వతేదీ సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య ప్రారంభిస్తారని జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొంటారని మండల కార్యదర్శి మల్లేదు కోటయ్య తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సభకు సీపీఎం అభిమానులు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, నాయకులు పాల్గొనాలని తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు.. రిమాండ్‌కు తరలింపు

ఎస్సై గుండ్రాతి సతీష్

నవతెలంగాణ-నర్సింహులపేట

భూ తగాదా విషయంలో ఇద్దరిపై కేసు నమోద్ చేసి, రిమాండ్‌కు తరలించిన సంఘటన మండలంలోని కౌసల్యదేవిపల్లి శివారు రూపుల తండాలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ గుండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. భూమికి సంబంధించి గెట్టు విషయంలో రూపుల తండాకు చెందిన బానోతు రవి, మారోని, చిరంజీవిపై కొడవలితో దాడి చేయగా బానోతు రవికి తీవ్ర గాయాల పాలై ఖమ్మం హాస్పిటల్‌కు తరలించారు. అదే తండాకు చెందిన బానోతువెంకన్న, బానోతు రెడ్డిలపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు అన్నారు. బొమ్మకల్లు గ్రామంలో కేతిరెడ్డి మోహన్ రెడ్డి (62), కాండ్య తండాలో ధరావత్ సురేష్ (28) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆమె మండల నాయకులతో కలిసి మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీకోసం అహర్నిశలుగా పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ సర్పంచ్ కేతిరెడ్డి దీపిక సోమనరసింహా రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుదీర్, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్, సలిదండి సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గంగాధర్, మాజీ ఎంపీటీసీ, మండల ప్రచార కార్యదర్శి పసులేటి వెంకట్రామయ్య, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు గిరగాని రవి తదితరులు ఉన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

టిపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో సత్తా చాటుతుందని టిపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలోని ఆ పార్టీ సీనియర్ నాయకులు జైహింద్ రాజు, ప్రభాకర్ రెడ్డి లను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ పార్టీలో మీ సేవలు ఎల్లవేళలా ఉండాలని, తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను గద్దె దించడమే లక్ష్యంతో మన కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తున్నదన్నారు. నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ నేతలందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన నేపథ్యం, మరోపక్క రాష్ట్ర ప్రజలు సైతం ఈసారి కాంగ్రెస్ ను గెలిపిద్దామనే నిశ్చయితతో, నియోజక వర్గంలో కూడా ప్రజలు మార్పును కోరుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో రెండుసార్లు కేసీఆర్‌కు ఛాన్స్ ఇచ్చాం.. ఈసారి కాంగ్రెస్‌కు ఇచ్చి చూద్దాం అనే ఆలోచన కూడా చేస్తున్నారని అన్నారు. నియోజక వర్గంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ బలోపేతానికి సహకరించాలని కోరారు. తమకు అండగా నిలిచి, స్టేషన్ ఘన్ పూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని ధీమా వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల సుభాష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు లింగాజీ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ములుగు తుఫాను బాధితులకు విరాళాల సేకరణ

నవతెలంగాణ-గార్ల

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ములుగు జిల్లాలో పలు గ్రామాలలో ఇండ్లు, ఆస్తులు సర్వం కోల్పోయిన బాధితులకు విరాళాలు అందించి అండగా నిలవాలని న్యూడెమోక్రసి పార్టీ మండల కార్యదర్శి జి.సక్రు విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లాలో భారీ వరదలతో నష్టపోయిన ప్రజలకు సహాయార్థంగ న్యూడెమోక్రసి పార్టీ అధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పలుషాపులు,కార్యాలయాల్లో విరాళాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పలు ప్రాంతాలలో, ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయి,భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని ఆవేదన వెలిబుచ్చారు.ఇండ్లు నేలమట్టం కావడం, వందల సంఖ్యలో పశువులు చనిపోవడం వేలమంది నిరాశ్రయిలుగా మిగిలారని ఆందోళన వ్యక్తం చేశారు.వర్షాలకు సర్వం కోల్పోయిన బాధితులకు సహాయంగా విరాళాలు అందించి చేయూతగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.మనోయ,సిహెచ్ గణేష్,మానియా, దిలీప్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అయిల్ ఫాం ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గార్ల

ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోని లాభసాటి పంటల వైపు దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి కె.రామారావు, ఉద్యానవన అధికారి అరుణ్‌లు రైతులను కోరారు.మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామంలో అయిల్ ఫాం పంటలను మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక ఎకరానికి 60 మొక్కలకు గాను ఒక్కో మొక్కకు 194 రూపాయలు కాగా మొక్కకు 20 రూపాయలు చెల్లించి పొందవచ్చునని మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందిస్తుందని చెప్పారు.మొక్కలు నాటిన మూడు సం వత్సరాల వరకు సంవత్సరానికి 4200 రూపాయలు మెయింటెనెన్స్ చార్జీలు చెల్లించడం, డ్రిప్ ఇరిగేషన్ కొరకు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, ఇతరులకు 90 శాతం సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు అంతరపంటగా మిరప, పెసర, మినుము, వేరుశనగ వంటి పంటలను 3 సంవత్సరాల వరకు వేసుకోచ్చని సూచించారు. అయిల్ ఫాం పంట దిగుబడి 4 టన్నుల నుండి గరిష్ఠంగా 12-14 టన్నుల వరకు వస్తుందని రైతులు ఆర్థికంగా ఎదగడానికి ఈ పంట ఎంతో గాను దోహదం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఇవో రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, ఎర్రబెల్లి చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి 25 కోట్లతో నిధులు మంజూరు చేసిన సందర్భంగా మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల చిత్రపటానికి స్థానిక బీ ఆర్ ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్యలు మాట్లాడుతూ గత మార్చి 8వ తారీఖున మహిళా దినోత్సవ సందర్భంగా మంత్రి కేటీఆర్ తొర్రూరు పట్టణ అభివృద్ధి కోసం 25 కోట్లతో ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని చెప్పి ఈరోజు మంజూరి ఆర్డర్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని, అనేక రంగాలలో అభివృద్ధి చేసి నిరూపించుకున్నారని అలాగే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీతో ఎర్రబెల్లి దయన్నను గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాసరావు, గుగులోత్ శంకర్, సీనియర్ నాయకులు దొంగరి శంకర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షులు ధరావత్ జయసింగ్, బిజ్జాల అనిల్, కర్నే నాగరాజు, తూర్పాటి రవి,పేర్ల జంపా, ఎండి జలీల్, గుండాల నరసయ్య, చలవాది సత్యనారాయణ, రయిశెట్టి వెంకన్న, భూసాని ఉప్పలయ్య, బాలు నాయక్, కిన్నెర పాండు, రమేష్, స్వామి,యశోద ,ఆశయ్య, శీను, మంగళంపల్లి వినయ్, దామోదర్ రెడ్డి, మంగళంపల్లినాగరాజు, గుంజి రవి,రాజు, ముఖేష్,సురేందర్ పాల్గొన్నారు.

గోసంపదను రైతులు కాపాడాలి : మహేష్ అగర్వాల్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని జీకే తండాలో 10 మంది గిరిజన రైతులకు కోడె దూడలను తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ గోశాల ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నిరుపేద రైతులను గుర్తించి పాడి గేదెలతో పాటు పశువులకు కావలసిన పశుగ్రాసం కూడా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ అచ్చమ్మ సొమ్లా నాయక్, గోశాల నిర్వాహకులు సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ములుగు, జనగామ, మహబూబాబాద్
బుధవారం 09 ఆగస్ట్ 2023

గృహలక్ష్మి గడువు నెలాఖరు వరకు పొడిగించాలి : కోడెల నరేష్

మంగపేట : మండలంలోని గృహలక్ష్మి పథకం దరఖాస్తు దారులకు కులము, నివాసము, ఆదాయము ధృవీకరణ పత్రాల జారీలో మీ సేవలో జరిగే ఆలస్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం దరఖాస్తులు అప్లై చేసుకునే గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించా లని జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ధరఖాస్తుల కోసం మీ సేవ, ఆన్లైన్ సెంటర్లలో ధరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారని నిరక్షరాస్యులైన పేదలు గహలక్ష్మీ పథకం కోసం ఎలా అప్లై చేయాలో ఏమి సరిఫికెట్స్ పెట్టాలో కూడా తెలియని అమాయక్తవంలో ఉండడంతో మండలంలోని మీసేవా కేంద్రాల నిర్వాహకులు ఒక్కో దరఖాస్తు ఆన్లైన్‌కు ప్రభుత్వ నిభంధనల మేరకు 45 రూపాయలు తీసుకోవాల్సి ఉండగా ధరఖాస్తుదారుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని వారి నుండి 250 నుండి 350 రూపాయలు ధరఖాస్తు పెట్టడానికి తీసుకుంటూ వారిని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ కు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

గొత్తికోయలకు అండగా రాష్ట్ర రెడ్కో చైర్మన్



నవతెలంగాణ-ములుగు

వరదల్లో సర్వస్వం కోల్పోయిన గొత్తికోయలకు నిత్యావసర వస్తువుల ను రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి మంగళవారం అందించి అండగా నిలిచా రు. జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు గోవిందరావుపేట మండలం చల్వా యి సమీపంలోని జారుడుబండ గొత్తికోయగూడెం దాదాపుగా తుడిచి పెట్టుకుపోయిందని, గుడిసెలు నేలమట్టమయ్యాయని, ప్రజలకు నిలువ నీడ లేకుండాపోయిందని కట్టుబట్టలతో వారు బయటపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న సతీష్ రెడ్డి అక్కడున్న 35 కుటుంబా లకు నిత్యావసర సరుకులు అందించారు. బియ్యం, పప్పులతో పాటు దుస్తులు, బెడ్ షీట్లు, కుటుంబానికి ఒక సోలార్ ల్యాంప్ అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ నాగజ్యోతి, ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ సమ్మయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్య క్షుడు సాయి, నాయకులు ప్రసాద్ రావు, రమేష్ రెడ్డి, భిక్షపతి, ఎస్సై మస్తాన్ పాల్గొన్నారు.

ఏఎన్ఎంల సమస్యలపై సీఎంకు పోస్ట్ కార్డ్స్



నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ కార్డ్స్ ఉద్యమంలో భాగంగా మంగళవారం రెండవ ఏఎన్ఎంలు సీఎంకి సమస్యలతో కూడిన పోస్ట్ కార్డుల ను పోస్ట్ బాక్స్‌లో వేసి ప్రభుత్వానికి పంపించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని లక్ష్యంతో జరుగుతున్న పోరాటంలో భాగంగా జిల్లా కేంద్రంలో సెకండ్ ఏఎన్ఎంలు పోస్ట్ బాక్స్‌లో ఉత్తరాలు వేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి 17 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తూ సేవ చేస్తూ 50 సంవత్సరాలు దాటిన వారు కూడా చాలామంది ఉన్నారన్నారు. వారందరూ ఏఎస్ఎం రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ఇవ్వడం మూలాన ఏఎన్ఎంలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. అందుకే నోటిఫికేషన్ రిక్రూట్మెంట్‌తో సంబంధం లేకుండా సర్వీసు దష్యా ప్రస్తుతం పనిచేస్తున్న రెండవ అందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే పిఆర్సి కూడా ఇప్పటివరకు వర్తించలేదు ఇంకా హెల్త్ కార్డ్స్ అందించాలని, వీరి సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నరసయ్యసంఘం జిల్లా అధ్యక్షురాలు పాయం సరోజన, సుజాత,శకుంతల, సంపూర్ణ, సరోజిని, నర్సమ్మ, లక్ష్మి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదానికి గురైన...

కస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలన



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో గల కస్తూర్బా బాలికల గురుకులంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో పాఠశాలలో మంటలు చెలరేగిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి,ములుగు, వెంకటాపూర్ మండలాల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, లింగాల రమణారెడ్డిలతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం గూర్చి ప్రాథమికంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్య ఉన్న ముందే సరిచూసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. కస్తూర్బా హాస్టల్‌లో విద్యార్థినిలకు సంబంధించిన బట్టలు, పుస్తకాలు బెడ్ సీట్లు పూర్తిగా కాలిపోవడంతో ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ విద్యార్థినలకు అవసరమైన సహాయం చేస్తాను అని ప్రిన్సిపాల్‌కు హామీ ఇచ్చి, విద్యార్థినులు అధైర్య పడద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, వెంకటాపూర్ ఎంపీటీసీ పోశాల అనిత వీరమల్లు, జవహర్‌నగర్ సర్పంచ్ రమేష్, ములుగు పిఎసిఎస్ డైరెక్టర్ బైకానీ సాగర్ పాల్గొన్నారు.


స్నేహితుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని జాకారం గ్రామానికి చెందిన చతుర్వేదల శ్రీకాంత్ ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా 2006-07 అబాపూర్ జడ్పిహెచ్ఎస్‌లో చదువుకున్న పదవ తరగతి తోటి మిత్రులు 27,500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అతని కుటుంబ సభ్యులకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులో మిత్రుని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. అతనికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఐదు సంవత్సరాలలోపు కావడం చాలాబాధాకరమైన విషయం అని చింతించారు. అతనికి ఆర్థికంగా ఏమీ లేకపోవడంతో ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలని అందరూకలిసి ఎవరికివారు తోసినంత ఆర్థిక సాయం అందించారు. శ్రీకాంత్ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జాకారం, అబ్బాపూర్ ఫ్రెండ్స్ సంపత్, వెంకటేష్, రఘు, రాధిక, భాగ్య రాజు నాయక్, కుమార్, పూర్ణ, మాచర్ల జైపాల్ రెడ్డి, స్వాతి, రాము, నరేష్ బాణాల, రజిని, ప్రశాంత్, లావణ్య శివాజీ, గాజా లావణ్య, మానస, దాసరి నరేష్, మట్టేవాడ విక్రమ్, మసూద్, కార్తీక్, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండలం నూతన తాహసిల్దారుగా బాధితుల స్వీకరించిన ఖాజా మోహినుద్దీన్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, జెడ్పిటిసి గై,రుద్రమదేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మంగళవారం కలిసి బొకే అందించి శాలువతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని నూతన తాహసిల్దార్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ లక్ష్మీదేవి పేట పిఎసిఎస్ చైర్మన్ ఎర్రబెల్లి గోపాలరావు, ఎస్సీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు రామిల్ల రాజేందర్, పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, ఎంపీటీసీ కుందారపు మధుకర్, పాలంపేట మాజీ సర్పంచ్ ఆగిరెడ్డి రామ్మోహన్రావు, వెంకటాపూర్ పిఎసిఎస్ డైరెక్టర్ కొప్పుల అనిల్, ములుగు జిల్లా సీనియర్ నాయకులు అల్లిమియా, ఎల్లారెడ్డిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు రవి, జవహర్ నగర్ ఉప సర్పంచ్ శంకర్, నారాయణపూర్ మాజీ సర్పంచ్ సామర్ల మొగిలి, ప్రముఖులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్‌లోకి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్



నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సీనియర్ నేత మాదరి శ్రీకాంత్మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి శ్రీకాంత్‌కు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రజాకర్షణ సంక్షేమ పథకాలే తన చేరికకు కారణమని, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోకిల మహేష్, జిల్లా యూత్ నాయకుడు కోట సురేష్ నాయకులు పాల్గొన్నారు.

తపాల శాఖ ఆధ్వర్వంలో...

జాతీయ జెండాల విక్రయం

నవతెలంగాణ-ములుగు

ఆజాది కా అమత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగ 2.0 కాంపెయిన్ పురస్కరించుకొని ములుగు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని తపాల కార్యాలయాల్లో జాతీయ జెండాలను విక్రయించడం జరుగుతుందని ములుగు పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ చింతల రామ్మూర్తి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.25 విలువ చేసే 20 నుండి 30 అంగుళాలు కలిగిన జాతీయ జండాను ములుగు పరిధిలోని అన్ని తపాల కార్యాలయాల్లో అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు. తపాల కార్యాలయంకు వెళ్లలేని వారు ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించామన్నారు. ఎక్కువ మొత్తంలో జాతీయ జండాలు కావాల్సిన వారు సమీపంలోని తపాల కార్యాలయంను సంప్రదించాలని రామ్మూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్ స్ఫూర్తితో వరద ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాలు

వరద బాధితుల కోసం రూ.16 లక్షల చెక్కును కలెక్టర్‌కు అందజేసిన రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

ఆపదలో ఉన్నవారిని కేటీఆర్ ఆదుకుంటున్న విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన వారికి సహాయం చేస్తున్నారు. తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి కేటీఆర్ సేవా గుణాన్ని స్ఫూర్తిగా తీసుకుని ములుగు జిల్లాలోని వరద బాధితుల కోసం తెలంగాణ రాష్ట్ర పునరుత్పాధక శక్తి అభివృద్ధి సంస్థ(టీఎస్ రెడ్కో), తెలంగాణ సోలార్ అసోసియేషన్ తరుపున 5 లక్షల రూపాయలు చెక్కు, అలాగే వరద బాధితులను ఆదుకోవాలని సతీష్ రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు హెడ్ డిజిటల్ వర్క్స్ తరుపున రూ.10 లక్షలు, బీఆర్ఎస్ ఎన్నారై సౌతాఫ్రికా ప్రెసిడెంట్ గుర్రాల నాగరాజు లక్ష రూపాయలు పంపించారు. మొత్తం రూ.16 లక్షల విలువైన చెక్కులను కలెక్టర్ ఇలా త్రిపాఠికి రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ 16లక్షల రూపాయలను వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇళ్లు కూలిపోయి, సర్వస్వం కోల్పోయిన నాన్ ట్రైబల్స్‌కి ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున అందజేయనున్నట్లు సతీష్ రెడ్డి తెలిపారు. ట్రైబల్స్ కు ఇప్పటికే ఐటీడీఏ తరుపున తక్షణ సాయం కింద కుటుంబానికి రూ. 25 వేలు అందజేయడం జరిగిందన్నారు. వరదసహాయక చర్యలపై ఆరా తీశారు. వరద బాధిత గ్రామాల్లో ఇళ్లు కోల్పోయిన వారి, పాక్షికంగా ఇళ్లు దెబ్బతిన్న వారి వివరాల సేకరణ, వారికి ప్రభుత్వం నుంచి, స్వచ్ఛంద సంస్థల నుంచి ఎలాంటి సహాయం అందించాలనే అంశాలపై మాట్లాడారు. వరదబాధితులకు ఆర్థికసాయ చేసిన రెడ్కో సంస్థ, సోలార్ ఎనర్జీ అసోసియేషన్, హెడ్ డిజిటల్ వర్క్స్, గుర్రాల నాగరాజుకి కలెక్టర్ ఇలా త్రిపాఠి, సతీష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మరింత మంది దాతలు ముందుకొచ్చి వరదబాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వరద బాధితులను ఆదుకునేందుకు సతీష్ రెడ్డి చేస్తున్న కృషిని కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. మారుమూల పల్లెల్లో నిత్యావసరాలు, వంట సామాగ్రి, దుస్తుల వంటివి అందించి చాలా గ్రామాల ప్రజలకు అండగా నిలవడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



దాతల సేవలు వెలకట్టలేనివి : సీఐ రాజు, ఎస్ఐ కృష్ణప్రసాద్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

వరద బాదితులకు దాతలు అందిస్తున్న సేవలు, ఔదార్యానికి వెలకట్టలేమని సీఐ మండల రాజు, ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గిరిజన భవన్ వద్ద భూపాలపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో అందించిన సరుకులను కొండాయి, మల్యాల, దొడ్ల బాధితులకు నిత్యావసర సరుకులు, వంట పాత్రలను సీఐ, ఎస్ఐ అందజేశారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రం, ఎన్నపురెడ్డి మహేష్‌రెడ్డి, రామగిరి సదానందం, సాంబమూర్తి, బిల్ల అశోక్, తస్యనారాయణ, శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు, దుగ్యాల నారాయణ పాల్గొన్నారు.



కెనరాబ్యాంక్ ఆధ్వర్యంలో...

కెనరా బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం కొండాయి, మల్యాల గ్రామాల వరద బాధితులకు కెనరా బ్యాంకుకి చెందిన యూనియన్ సభ్యులు మినీ కిచెన్ సెట్స్‌లను మండల కేంద్రంలోని వివేకానంద స్కూల్ వద్ద 100 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ రాష్ట్ర యూనియన్ కార్యదర్శి మధుసూదన్, కెనరా బ్యాంక్ ఏజిఎం మాధవి, ఏటూరునాగారం వివేకానంద కరస్పండెంట్ పెండ్యాల ప్రభాకర్, ఏటూరునాగారం బ్యాంక్ మేనేజర్ బుక్య వీరు, శశిధర్ సాయి ప్రసాద్, వినయ్ కుమార్, రఘు, జలీల్, తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో...

వరద బాధితులకు భూపాలపల్లి శ్రీ సత్యసాయి సేవా సంస్థలు సభ్యులు చీరెలు, లుంగీలు, టవల్లు, బకెట్లు, మగ్గులు, చిన్న పిల్లలకు డ్రెస్సులు, షర్టులు, ఇతర వస్తువులను మంగవారం బాదితులకు మండల కేంద్రంలో అందజేశారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర కోఆర్డినేటర్లు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు, సాయి యూత్ సభ్యులతో పాటు ఉమామహేశ్వరరావు లక్ష్మీనారాయణ, జైపాల్ రెడ్డి, తిరుపతిరెడ్డి, పాపయ్య నారాయణరెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐటీఐ ద్వారా...

వరద బాదితులకు ఏటూరునాగారం ఆర్ఐటీఐ ప్రిన్సిపాల్, ఉద్యోగుల, స్నేహితులు సహాయంతో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న కొండాయి మల్యాలలోని 150 మంది ప్రజలకు బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.దుప్పట్లు, చీర, లుంగీ, సబ్బులు షాంపు ప్యాకెట్ సామాగ్రిని వరద బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, ఐటీఐ సూపరింటెండెంట్ ఎస్.కుమారస్వామి, శ్రీనివాస్, రమేష్, సాదిక్, విక్రమ్, సమ్మయ్య, మూవీస్ కుమార్, పాపారావు, నరేష్, కొండల్, రిజ్వానా, కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి

సోమ మల్లారెడ్డి సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన వరద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ సభ్యుడు సోమ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పసర చౌరస్తా 163వ జాతీయ రహదారిపై వరద బాధితులతో కలిసి భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. అనంతరం వరద బాధితులను ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ గత రెండు వారాల క్రితం కురిసిన భారీ వర్షాలతో ప్రజలు సర్వం కోల్పోయారని ఆయన అన్నారు. పొలాలలో ఇసుక మేటలు వేసి రైతాంగం కన్నీటి పర్యంతమవుతున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి ఎకరాకు 50 వేల రూపాయల నష్ట పరిహారం అందించాలని అదేవిధంగా ఇళ్లల్లోకి నీరు వచ్చి గొర్రెలు మేకలు పశు సంపద సర్వస్వం కోల్పోయిన వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన అన్నారు. ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయల నష్టపరిహారం ఇల్లు కోల్పోయిన వారికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అభ్యుదయ కాలనీ సమీపంలోని జాతీయ రహదారిపై హై లెవెల్ వంతెన నిర్మాణం చేపట్టి అభ్యుదయ కాలనీ వాసులను వరద ముంపు నుండి కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు అంబాల పోశాలు, ముమ్మడి ఉపేంద్రచారి, అంబాల మురళి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, జుట్టబోయిన రమేష్, మంచోజు బ్రహ్మచారి, బుర్ర శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం, ఐద్వా మహిళ జిల్లా కార్యదర్శి కారం రజిత, బత్తుల సీత, జిమ్మ జ్యోతి, మచ్చ సువర్ణ, సంకినేని రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మా పోడు భూములు మాకే చెందాలి : దసరా పోడు రైతులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మేము సాగు చేసుకున్న పోడు భూములు మాకే చెందాలని మండలంలోని పసర గ్రామం రైతులు అంటున్నారు. మంగళవారం రైతులు తమ తోడు సమస్యను మీడియాతో విన్నవించుకున్నారు. ములుగు జిల్లా గోవిందపేట మండల పసర గ్రామ అభ్యుదయ కాలనీ వాసులం మేము 1998వ సంవత్సరం నుండి-2005వ సంవత్సరం వరకు రాంపూర్ శివారులో పోడు భూముల్లో దాదాపు 30 కుటుంబాల సభ్యులం వ్యవసాయం చేస్తూ జీవనం సాగించుచున్నాము. మొదట మాకు పాలకవర్గం, ఫారెస్ట్, రెవిన్యూ ఎలాంటి ఇబ్బందులు రాలేదు, కానీ 2005 వ సంవత్సరంలో ఫారెస్ట్ అధికారులు ఆనాటి పాలకవర్గం మా మీద కేసులు పెట్టి చిన్న పెద్దా తేడా లేకుండ 80 ఏండ్ల ముసలి వాళ్లనుండి పిల్ల తల్లులు అని చూడకుండా మమ్ముల అందరిని జైలుకు పంపించడం జరిగింది. చాలా సంవత్సరాలు కోర్టుకు తిరగడం జరిగింది. కోర్టులో ప్రభుత్వం ఓడిపోయింది. అయినా కూడ మమ్ముల జైలులో ఉంచి మమ్ముల వదిలి పెట్టకుండా ప్రభుత్వం అటవీ అధికారులతో కలిసి మొక్కలు నాటటం జరిగింది. అయిన కూడా ప్రభుత్వంతో పోరాటం చేస్తూ 2008వ సంవత్సరం వరకు వ్యవసాయం చేసాం. కానీసెంట్ భూమి కూడ లేకుండ మేము మా తాతల కాలం నుండి ఇక్కడే జీవిస్తున్నాం. మాకు కానీ మా పిల్లలకి గాని ఎలాంటి జీవనాధారం లేకపోడం బాధాకరం ప్రక్క రాష్ట్రం నుండి వచ్చిన గుత్తి కోయలకు యితర గిరిజనులకు నేటి ప్రభుత్వం పట్టాలిచ్చారు మాకు ఎలాంటి అభ్యయంతరం లేదు, కాని 90 శాతం కంటె ఎక్కువ జనాభా ఉన్న గిరిజనేతరులకు నేటి పాలక ప్రభుత్వం ఒక పట్టా కూడా ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం అని అనంత్ రెడ్డి తన ఆవేదనను వ్యక్తం చేశారు.కాబట్టి ములుగు ఏజెన్సీ ఎరియలో ఉన్న గిరిజనేతరుల మైన మేము దున్నుకొని సాగుచేసుకున్న మా మొత్తం పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవాలని కోరుతున్నాం. టిడిపి రాష్ట్ర నాయకులు యానాల అనంత్ రెడ్డి, లేని యెడల ములుగు ఏజెన్సీ ఎరియాలో ఉన్న గిరిజనేతరులతో కలసి పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున దర్నాలు నిర్వహిస్తామని, త్వరలో ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని యానాల అనంత్ రెడ్డి ప్రభుత్వమును హెచ్చరించారు. మా గిరిజనేతరుల కోరకు ఇప్పటి వరకు ఏజెన్సీ ప్రాంతంలో ఏలాంటి జీఓలు కూడ లేవు. మా బ్రతుకులు దారం తెగిన గాలి పటంలాగ ఉన్నవి అని అనంత్ రెడ్డి తన భాధను వెళ్ల పెట్టారు. మమ్మ్లను ఓటు అడిగే హక్కును ఈ ప్రభుత్వం కోల్పోయిందని, మా గిరిజనేతరులకు పట్టాలు ఇవాళ్ళని లేని యెడల ఓటు వేయకుండ బహిష్కరిస్తామని, ప్రభుత్వానీ హెచ్చరించారు.



బోనాల వేడుకల్లో పాల్గొన్న మంత్రి సతీమణి

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగే ముత్యాలమ్మ కాలభైరవ స్వామి బోనాల వేడుకల్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావులు మంగళ వారంబోనాల వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి జీఎస్ డైరెక్టర్ యాకయ్య మార్కెట్ చైర్మన్ రాము మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ ఎంపీపీ జ్యోతి ఎంపీటీసీ విజయ లక్ష్మి సర్పంచి మధుసూదన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆదరించండి... అండగా ఉంటా...

కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

స్థానిక ఆడబిడ్డను..ఆదరించండి, ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటానని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం రెడ్డికుంట తండాలో నిర్వహించిన 'తీజ్' ఉత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు తండాకు వచ్చిన ఝాన్సీ రెడ్డికి గిరిజనులు సాంప్రదాయం నత్యాలు, కోలాటాలతో భారీఎత్తున నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలకు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంత అభివద్ధే నా ప్రథమ కర్తవ్యం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, దుంపల కుమారస్వామి, రెడ్డికుంట తండా సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్, అనపురం శ్రీనివాస్, రంగు మురళీ, తోటకూర శ్రీనివాస్, ఓరుగంటి సతీష్, దాసరి శ్రీనివాస్, సైదులు, హరికష్ణ, పబ్బతి సంతోష్, పూర్ణచందర్, పన్నీరు వేణు, బానోత్ సీతారాం నాయక్, శంకర్ నాయక్, ఈదురు సైదులు, ఎరుకలి సమ్మయ్య గౌడ్, రాంబాబు, వినోద్, ఆవుల మహేష్, వెంకన్న, పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు పంపే...

గడువు పొడిగింపు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ



నవతెలంగాణ-ములుగు

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపడానికి ఆగస్టు 10 వరకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు.ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల వీడియోను, ఆవిష్కరణ యొక్క 4ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం, జిల్లా పేరు తదితర వివరాలను 91006785438కి వాట్సాప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 10 ఆగస్ట్ అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత ప్రతి జిల్లా నుంచి ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని, మరిన్ని వివరాలకు జిల్లా సమన్వయకర్త ఈడిఎం దేవేందర్ 9398355224 చరవాణిలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీలో మండలానికి పెద్దపీట

నవతెలంగాణ-మంగపేట

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సోమవారం ప్రకటించిన జిల్లా కమిటీలో మండలానికి పెద్దపీట వేశారు. 72 మందితో ప్రకటించిన జంబో కమిటీలో మండలానికి చెందిన 13 మందికి అవకాశం కల్పించారు. జిల్లా కమిటీలో ఉపాధ్యక్షుడుగా రాజుపేటకు చెందిన వల్లెపల్లి శివయ్య, ప్రదానకార్యదర్శిగా రామచంద్రునిపేటకు చెందిన వెంగళ బుచ్చిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధిగా దోమెడకు చెందిన అయ్యోరి యానయ్య, జిల్లా ప్రచారకార్యదర్శులుగా రమణక్కపేటకు చెందిన కోడం బాలకష్ణ, కమలాపురంకు చెందిన చింతా పున్నారావు, కార్యనిర్వాహకకార్యదర్శిగా కమలాపురంకు చెందిన శిద్దంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులుగా కోమటిపల్లికి చెందిన దామెర సారయ్య, కమలాపురంకు చెందిన తూడి భగవాన్ రెడ్డి, కోమటిపల్లికి చెందిన మసిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సంగంపల్లికి చెందిన వేములమడ సాంబశివరావు, కమలాపురంకు చెందిన ఆకు పవన్, మల్లూరుకు చెందిన గడ్డం చిరంజీవిలను కమిటీలోకి తీసుకుని మంగపేట మండలంపై కాంగ్రెస్ జిల్లా నాయకత్వం ముఖ్యంగా ములుగు ఎమ్మెల్యే సీతక్కకు ఉన్న అభిమానాన్ని మరోసారి నిరూపించారని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. జిల్లా కమిటీలోకి తీసుకున్న నాయకులకు మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యా వ్యవస్థపై సర్కార్ నిర్లక్ష్య ధోరణి

గడ్డం ప్రవీణ్ బీవీఎఫ్ మండల కన్వీనర్


నవతెలంగాణ-గోవిందరావుపేట

విద్యా వ్యవస్థ పై సర్కారు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని బివిఎఫ్ మండల కన్వీనర్ గడ్డం ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం నుండి బిఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న బహుజన విద్యార్థి గర్జన సభకు విద్యార్థులు బయలుదేరి వెళ్లారు. వెళుతున్న విద్యార్థులను ఉద్దేశించి ప్రవీణ్ మాట్లాడుతూ బహుజన బిడ్డలారా,పోరాడి సాధించుకున్న తెలంగాణలో విద్యావ్యవస్థ పూర్తిగా విఫలమయ్యిందని, ఉద్యమకాలంలో కేసిఆర్ ఇచ్చిన కేజీ టూ పీజీ హామీ నినాదం పత్తాకు లేదు. దేశం అభివృద్ధి చెందాలంటే విద్యారంగానికి వార్షిక బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ సిఫారసు చేసింది. కానీ తెలంగాణ స్వరాష్ట్రంలో విద్యావ్యవస్థపై సర్కార్ తన నిర్లక్ష్య ధోరణిని చాటుకుందని, వసతి గృహాలు, సమస్యల నిలయాలుగా సర్కారీ బడులు కొనఊపిరితో కొట్టు కొట్టుమిట్టాడుతున్నాయి. ఇకనైనా తెలంగాణ విద్యార్థులు, ప్రజలు ఆలోచించి ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో బందీఐన విద్యావ్యవస్థను పరిరక్షించి పేద, మధ్యతరగతి బిడ్డలైన బహుజనులకు నాణ్యమైన చదువు అందించడమే లక్ష్యంగా బహుజన్ సమాజ్ పార్టీ, రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో అలుపెరుగకుండా పోరాడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్, అసెంబ్లీ నాయకులు, మరియు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బ తిన్న...

రోడ్ల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలి


మంత్రులు ప్రశాంత్ రెడ్డి, సత్యవతికి ఎమ్మెల్యే సీతక్క వినతి



నవతెలంగాణ-ములుగు

పెండిగ్‌లో ఉన్న పిఆర్, ఆర్అండ్బి ,ఐటిడిఏ రోడ్లు పూర్తి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రవాణా, రోడ్లు, భవనాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,గిరిజన, శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి సత్యవతి రాథోడ్‌లను కాంగ్రెస్ పార్టీ జాతీయనేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క మంగళవారం హైదరాబాదులో వారి నివాసాల్లో కలిసి ములుగు నియోజకవర్గంలోని పలు సమస్యలు మంత్రుల దృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఇటీవలే కురిసిన భారీ వర్షాల మూలాన ములుగు నియోజక వర్గంలో అపార ఆస్తి నష్టం, ప్రాణ నష్టం వాటిల్లింది రోడ్లు వాగులు వంకలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురై అనేక గ్రామాలు నీట మునిగి ప్రజలు సర్వసం కోల్పోయి రోడ్డున పడ్డారు ముంపుకు గురైన ప్రజలు ఇంకా పునరావాస కేంద్రాల్లోనే ఉంటున్నారని, ముంపుకు గురైన బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అదే విధంగా లోతట్టు గ్రామాల ప్రజలకు ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ కట్టించి ఇవ్వాలి వరుదల్లో కొట్టుకు పోయి మరణించిన మతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, అనేక రోడ్లు బ్రిడ్జిలు వరుదల వలన కొట్టుకు పోవడం జరిగిందని, రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.గతంలో మంజూరైన ఆర్ అండ్ బి, పిఆర్, ఐటిడిఏ రోడ్ల కాంట్రాక్టర్ల నిర్లక్షం మూలాన పనులు ప్రారంభించ లేక పోవడంతో వర్ష కాలం కావడం సరైన రోడ్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, నిర్లక్షంగా వ్యవహరించిన కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోని త్వరితగతిన పనులు ప్రారంభించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని సీతక్క కోరారు.

బోనమెత్తిన ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-కొడకండ్ల

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొడకండ్ల మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగే కాలభైరవ స్వామి ముత్యాలమ్మ బోనాల వేడుకల్లో మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి భువనమెత్తి ముత్యాలమ్మ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఝాన్సీ రెడ్డికి కొడకండ్ల మండలం కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరామమే మహిళల బోనాలతో వెళ్లి కాలభైరవ స్వామికి ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు సోమ నరసయ్య మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, ఎస్‌టి సెల్ అధ్యక్షుడు బిక్షపతి ఎస్సీ సెల్ అధ్యక్షులు రాహుల్ నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు మనోహర్, వెంకన్న, రవీందర్, రాజు, ఉప్పలయ్య, పట్టణ అధ్యక్షుడు రవీందర్, యాకూబ్ నాయక్, వీడియా నాయక్, యాకుబ్ నాయక్, సక్రు నాయక్, రవి నాయక్, గ్రామాల, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

కర్రె స్వామి పరామర్శించిన చాడ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కర్రే స్వామి ఇంటికి వెళ్ళి సీపీఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి, జాతీయ కార్యవర్గ సభ్యుడు చా లా వెంకటరెడ్డి పరామర్శించి తొందరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశా రు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సీపీఐ జిల్లా కార్యవర్గ స భ్యులు వుట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, గ్రామశాఖ కార్యదర్శి సుర మొగిలి, స హాయ కార్యదర్శి కర్రే రాజు, సిపిఐ నాయకులు నిమ్మల మనోహర్, కంచర్ల సదా నందం, యాకూబ్, గడ్డం లలిత వుట్కూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన డిప్యూటీ కమిషనర్



నవతెలంగాణ-మట్టెవాడ (కార్పొరేషన్)

కాశీబుగ్గ డిప్యూటీ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చే పట్టిన కృష్ణారెడ్డి మంగళవారం ప్రధాన కార్యాలయం లో నగ ర మేయర్ గుండు సుధారాణిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. కాగా ఇక్కడ డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన శ్రీనివాసరెడ్డి సదాశివపేట మునిసిపల్ కమిష నర్‌గా బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న కష్ణారెడ్డి కాశీబుగ్గ డిప్యూటీ కమిషనర్‌గా నియామకం అయ్యారు. ఈసందర్భంగా మేయర్ డిప్యూటీ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు

ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవాలి

నవతెలంగాణ-కాజీపేట

ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా నష్ట పోయిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల చక్రపాణి అన్నారు. నిర్మల మోహన్ స్వచ్ఛంద సేవా సంస్థ కామారెడ్డి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రావుల శివకుమార్ సమక్షంలో 35 వేల విలువగల నిత్యవసర సరుకులను మంగళవారం కాజీపేట మండలం మడికొండ ఎంఎస్ నగర్ గుడిసె వాసులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల చక్రపాణి, ప్రజాసంఘాల నాయకులు చుక్కయ్య హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ నగరం అతలాకుతల మైందని, ఎంఎస్ నగర్ గుడిసె వాసుల ఇళ్లలోకి నీరు చేరి ప్రజల తీవ్ర ఇబ్బందులు పడ్డారని, తినడానికి సైతం తీవ్ర ఇబ్బందులు పడుతుండగా నిర్మలమోహన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కాలనీవాసులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విపత్కర పరిస్థితిలో ఉన్న ప్రజలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని. కనీసం మూ డు నెలలకు సరిపడా నిత్యవసర సరుకుల్ని పంపిణీ చేసి పేద ప్రజలను ఆదుకో వాలన్నారు భవిష్యత్తులో నిర్మల మోహన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీకాంత్ మార్గదర్శకత్వంలో మహిళలు పిల్లల ఆరోగ్య సంరక్షణ కొరకు హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు తొట్టే మల్లేశం, ఓరుగంటి సాంబయ్య,జంపాల రమేష్, సంటి రవి, మోహన్, రాజు, ఎల్లన్న, యాదగిరి, నాగమణి, దేవి, కొమురమ్మ, లక్ష్మీమాస్, ఎల్లమ్మ పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ పట్ల అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-మట్టెవాడ

హెచ్ఐవి పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కాకతీయ యునివర్సిటి వైస్ ఛాన్సలర్ తాటి కొండ రమేశ్ అన్నారు. ఆగస్టు 12 - అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని, వైద్య ఆరోగ్యశాఖ, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం 5కే మారథాన్ ని హనుమకొండ వరంగల్ జిల్లా ఎన్ఎస్‌ఎస్ విద్యార్థులతో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆరోగ్య అవగాహన కలిగి ఉండాలని , దీనిలో భాగంగా హెచ్ఐవీ పట్ల యువత జాగ్రత్త వహించడంతో పాటు అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. తగుజాగ్రత్తలు పాటించడం ద్వారా హెచ్ఐవి రాకుండా నివరించుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా యువత హెచ్ఐవీపట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల భవిష్యత్తులో హెచ్ఐవి లేని సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు. హెచ్ఐవీ పట్ల ఎలాంటి సందేహాలు ఉన్నా 1097 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని, అదేవిధంగా తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, వివిధ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఇచ్చే సమాచారాన్ని ఫాలో కావాలని అన్నారు. అనంతరం గెలుపొందిన మొదటి ముగ్గురి విద్యార్థులకు బంగారు, వెండి, రజత పతకాలు అందించడమే జరిగింది.ఇందులో గెలుపొందిన మొదటి ఇద్దరినీ రాష్ట్రస్థాయికి పంపిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.మదన్‌మోహన్‌రావు, అడిషనల్ డీఎంహెచ్‌ఓ, కాకతీయ యునివర్సిటి ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ పి.భాస్కర్, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్, ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమల శ్రీనివాస్‌రావు, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్నమాధురి, సూపర్ వైసర్ రామకృష్ణ, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, డిహెచ్ఈఓ సందేల శ్రీనివాస్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నరసింహరెడ్డి, టిఐ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మారి, వైఆర్‌జి, ఆర్ఎంఎం, మేనేజర్ హరికృష్ణ, ఐసీటీసీ కౌన్సిలర్ రాపర్తి సురేష్, వాగ్దేవి పిడి రాధా కష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మీ'పై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తా ఉన్నామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి పేదల కల్పతరువు గృహలక్ష్మీ పథకంపై చిత్తశుద్ధి లేదని బీజేపీ జిల్లా నాయకులు కుందూరు మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళ వారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైన్‌షాపు టెండర్లకు 15 రోజుల సమయం ఇచ్చి దరఖాస్తులు కోరుతుండగా గృహలక్ష్మి పథకానికి మాత్రం మూడు రోజులు మాత్రమే సమయం ఇచ్చి పేదలకు అన్యాయం చేస్తుందని ఆయన ప్రభుత్వాన్ని ఎండగట్టారు. వైన్ షాపుల లైసెన్సు ముగియడానికి నాలుగు నెలల సమయం ఉన్న ముందే టెండర్లు పిలిచి ప్రభుత్వం తన ఖజానా నింపుకోవడానికి ప్రయత్నిస్తుంది తప్ప పేదలకు ఇల్లు నిర్మించడానికి మాత్రం వెనకాడుతుందని ఆయన అన్నారు. గృహలక్ష్మి పథకానికి అవసరమైన పత్రాలు రెడీ చేసుకోవడానికి కుల మరియు వారిగా నివాస ధ్రువీకరణ పత్రాలను వివిధ ప్రభుత్వ కార్యాలయాల నుంచి పొందవలసి ఉంటుంది కావున గృహలక్ష్మి పథకానికి ఈ నెల ఆఖరి వరకు సమయాన్ని పొడిగించి పేదలకు మరియు అర్హులకు ప్రభుత్వ గహలక్ష్మి పథకాన్ని అందే విధంగా పనిచేయాలని లేదంటే దీని మీద ప్రభుత్వాన్ని నిలదీసి పేద ప్రజల న్యాయం కోసం పోరాటం చేస్తామని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

కనీససౌకర్యాలు కల్పించడంలో విఫలం

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మధుకర్

నవతెలంగాణ-నెక్కొండ రూరల్



సంత ద్వారా గ్రామ పంచాయతీకి వచ్చే ఆదాయాన్ని మాత్రమే పట్టించుకుంటారని సంతకొచ్చే ప్రజల బాగోగులను పట్టించు కోవడంలో గ్రామపంచాయతీ, మండల అధికారులు పూర్తిగా విఫలమయ్యారని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం నెక్కొండ మండల కేంద్రంలోని అంగడిని పరిశీలించి, స్థానిక సమస్యలను, మూగజీవాల అమ్మకం, కొనుగోలుదారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం మధుకర్ మాట్లాడుతూ అధికారులు సంపద మాత్రమే పట్టించుకుంటారా,ప్రజల ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రతి సంవత్సరం అంగడి ద్వారా రూ.40 లక్షల రూపాయలు గ్రామపంచాయతీకిఆదాయం వస్తున్న కనీసం తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. ఆదాయం పెద్ద మొత్తంలో వచ్చిన,సౌకర్యాలు మాత్రం శూన్యమని, వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి, బురదతో ఎక్కడికి అక్కడ నీళ్ళు నిలిచాయని, కనీసం వాటిని పూడ్చే ప్రయత్నం కూడా చేయడం లేదని అన్నారు. అంగడిలో ఎక్కడ చూసినా కంప చెట్లు, చెత్తాచెదారంతో పిచ్చి మొక్కలతో ఉందన్నారు. మూగజీవాలు నిలపడం కోసం అంగడిలో రేకుల షెడ్లు,నీటి తొట్లు, వాహనాలు నిలుపుటకు పార్కింగ్, పశువులను ఎక్కించుకోవడం కోసం డక్క ఇలాంటివి ఏమీ లేవన్నారు. తక్షణమే అంగడిలో కనీస సౌకర్యాలు కల్పించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కంచ ఐలయ్య, కొల్లూరి మల్లయ్య, కాలే కొమురయ్యవడ్డే రవి, కుక్కల రాజు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె విరమణ

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

గత 34 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం విరమిస్తున్నట్లు జిపి యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ ప్రకటనలో తెలిపారు. మంత్రి దయాకర్ రావు జి పి సిబ్బంది సమ్మెపై సీఎం కేసీఆర్ తో చర్చించి పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంపుదల చేసేలా ,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసేలా కృషి చేస్తారని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమిస్తున్నట్లు చెప్పారు.

టీఎస్ఆర్ఎస్ విద్యార్థి ఐఐటీకి ఎంపిక

నవతెలంగాణ-నెక్కొండ రూరల్



నెక్కొండలోని తెలంగాణరాష్ట్ర గురుకుల బాలికల కళాశాల విద్యార్థిని ఐఐటీ సీటు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ చింత రవీందర్ తెలిపారు. నెక్కొండ గురుకుల కళాశాలలో ఎంపీసీ విభాగంలో 990 మార్కులు సాధించిన విద్యార్థిని సిహెచ్. క్లోసీన ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ సంస్థ ఖరగ్పూర్లో ఐఐటి సీటు సాధించి విజయకేతనం ఎగురవేసిందన్నారు. ఐఐటీ సీటు సాధించిన క్లోసీన తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ చింత రవీందర్, అధ్యాపకులు అభినందించారు.

అందరికీ సమన్యాయం బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

చేనేత కార్మికులకు గుండెల్లో పెట్టుకునే చూసుకునే గొప్ప నాయకులు కేసీఆర్, కేటీఆర్, తెలంగాణ సర్కార్ అని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. చేనేత మిత్ర పథకం ద్వారా ప్రతి మగ్గం కార్మికుడి నెలకు రూ.3వేల ఆర్థికసాయం అందించడానికి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కొత్తవాడ జంక్షన్ లో కొత్తవాడ నేత కార్మికులతో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ గుండు సుధారాణి హాజరయ్యారు. ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్ నేతన్నలు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే నన్న పునేని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేతలు పట్ల మరోమారు గొప్ప మనసును చాటుకొని బాసటగా నిలిచిందని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్అన్నారు. కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను రద్దుచేసి నేతన్నల జీవితాలను ఆగం చేయడానికి చూశారని ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ తెలంగాణ సర్కారు నేతన్నలను కడుపులో పెట్టుకొని చూసుకోవాలని గొప్ప సంకల్పంతో ఇప్పటికే నేతన్నకు బీమాను ఏర్పాటు చేశారు. 75 సంవత్సరాల వయసు వరకు ఇన్సూరెన్స్ వర్తింపజేయడం రూ.12వేలు ఉన్నటువంటి దానిని రూ. 25వేలు చేయడం, రూ. 3016లు పెన్షన్ అందించబోతున్న మనసు గల సర్కారని కేసీఆర్, కేటీఆర్ దార్శనికతకు ఇది నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు. 2015లో ఇదే నేతన్నల సమస్యలను తన దష్టికి తీసుకొస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ గారిని పలుమార్లు కలిసి వారూ ఉత్పత్తి చేసిన కార్పెట్స్,బెడ్ షీట్,ఖరీదు చేపించి అండగా నిలవడం జరిగిందన్నారు. 5వేల మంది ఉన్న కొత్తవాడ చేనేత కార్మికులకు, భవిష్యత్‌లో వారి పిల్లలకు మెగా టెక్స్టైల్ పార్క్ ద్వారా ఆదుకునే విదంగా చూస్తామన్నారు.

అన్ని వర్గాలను కాపాడుకునే ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. కొత్తవాడ, కరీమాబాద్,రంగశాయిపేట తదితర ప్రాంతాల్లో ఉన్న నేత కార్మికులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యేలుగం లీలావతి సత్యనారాయణ, కార్పొరేటర్ గుండేటి నరేందర్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అడెపు రవీందర్, కొత్తవాడ చేనేత సొసైటీల అధ్యక్షులు పంతగానిశ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు గోరంట్ల రాజు,చిప్ప వెంకటేశ్వర్లు, రవిరాజ్, బేతి అశోక్,వడ్నాల నరేందర్, ఎలగం శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బొల్లు సతీష్, ముఖ్య నాయకులు, చేనేత సంఘాల అధ్యక్షులు, చేనేత పెద్దలు, చేనేత కార్మికులు హాజరయ్యారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని, వైద్య సిబ్బంది చిత్త శుద్ధితో, నిబద్ధతతో అప్రమత్తంగా పనిచేయాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం జిల్లా ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు, నెలవారి టార్గెట్ లు , అచీవ్మెంట్ లు ,ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, ప్రసవాల సంఖ్య , హాజరు , సెలవు వివరాలు వంటి తదితర అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య సేవలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ పటిష్ఠమైన చర్యలు తీసుకుందని, మెరుగైన వసతులు అందించేందుకు అవసరమైన రకాల మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని దానికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎట్టి పరిస్థితులలో నిరక్ష్యం ధోరణి కనిపించడానికి వీలు లేదని, వైద్యుల సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని,విధులు సక్రమంగా నిర్వహించని వైద్యులు, సిబ్బంది పై కటిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్, ప్రోగ్రాం ఆఫీసర్లు , వైద్యులు , వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరిగితే సత్వర స్పందన :ఎమ్మెల్యే గండ్ర





నవతెలంగాణ-గణపురం

ప్రమాదాలు జరిగితే సత్వరంగా స్పందించేందుకు పోలీసు విపత్తురక్షక దళాలు పనిచేస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. మంగళవారం గణపసముద్రం చెరువులో 20 మంది సభ్యులతో కూడిన పోలీసు విపత్తు రక్షక దళాలు ప్రమాదాలు జరిగితే రక్షణ ఎలా ఉంటుందో రిహార్సల్ నిర్వహించగా ఎమ్మెల్యే గండ్ర, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ స్వయంగా పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు, ఆస్తులు, కాపాడేందుకు జిల్లా పోలీసు విపత్తు రక్షక దళాలు పనిచేస్తాయని, వరదల సమయంలో కలెక్టర్, ఎస్పీ చాలా అద్భుతంగా పనిచేశారని పేర్కొన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరిగినా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ భవిశ్ మిశ్రా మాట్లాడుతూ వరదల సమయంలో రెస్క్యూలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యానని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు జిల్లా పోలుసు శాఖలో చురుకైన యువ పోలీసులకు శిక్షణ ఇచ్చి, జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎస్పి, ఓ ఎస్ డీ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు కఠిన శిక్షణ ఇచ్చారని, వారు విపత్తును ఎదుర్కొనేందుకు, సమర్థవంతంగా పనిచేసేందుకు ఇప్పటికే ఒక బోటు కొనుగోలు చేశామని, కొద్దిరోజుల్లో మరో బోటు కొనుగోలు చేస్తామని, ఈ రెండు బోట్లు కాటారం భూపాలపల్లిలో అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే ఈ బోట్లను కాళేశ్వరం పర్యాటకుల, భక్తుల రక్షణ కోసం వినియోగించనున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ పుల్లా కరుణాకర్ మాట్లాడుతూ వరదల నేపథ్యంలో జిల్లాలో ఏదైనా ప్రమాదాలు సంభవిస్తే పోలీసు డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫోర్సుతో సత్వర సాయం, రెస్క్యూ , ఉంటుదని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో రెండు స్పీడ్‌బోట్లు కాటారం, భూపాలపల్లి డిఎస్పీ ఆధ్వర్యంలో పనిచేస్తాయని, భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు, ఆపద ఎదురైన ప్రజలను కాపాడడానికి జిల్లా పోలీసు విపత్తు రక్షక దళాలు ముందు ఉంటాయని ఎస్పీ అన్నారు. జిల్లా పోలీసు విపత్తు రక్షక దళాలు నెల రోజులపాటు కఠిన శిక్ష పొందాయని, వరదలు, ప్రకతి విపత్తులు, అగ్నిప్రమాదాలు భూకంపాలు ఎదురైనప్పుడు సమర్థవంతంగా పనిచేస్తాయని ఎస్పీ కరుణాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి అశోక్ కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస్, భూపాలపల్లి డి.ఎస్.పి రాములు, చిట్యాల సీఐ వేణు చందర్, ఘనపురం ఎస్ఐ సాంబమూర్తి, సర్పంచ్ దేవేందర్ గౌడ్ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి గుర్రం తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ కంచె తొలగింపుకు చర్యలు

నిబంధనల ప్రకారమే నిర్మాణానికి రంగం సిద్ధం

ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గం

విద్యుత్ శాఖ ఏఈ ప్రదీప్‌కుమార్

నవతెలంగాణ-హసన్‌పర్తి

గత రెండు రోజులుగా నవతెలంగాణ దిన పత్రికలో మిర్చి బండి నిర్వాహకుడి కుటుంబంపై జరుగుతున్న కక్షపై ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ ఏఈ ప్రదీప్‌కుమార్ స్పందించారు. ఎర్రగట్టుగుట్ట మంత్రపురి కాలనీ క్రాసు వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్ చుట్టు ఏర్పాటు చేసిన కంచె ఉద్దేశపూర్వకంగా వేసింది కాదని, ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గి చేయలేదని, చిరు వ్యాపారిపై తనకెలాంటి దురుద్దేశం లేదని నవతెలంగాణకు తెలిపారు. ట్రాన్స్‌ఫర్మర్ చుట్టూ ఏర్పాటు చేసిన కంచెను సరిచేసి విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్ మధ్యలో ఉండేలా చుట్టూ కంచె నిర్మాణం చేపట్టాలని లైన్‌మెన్‌ను ఆదేశించినట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. మిర్చి బండి నిర్వాహకుడికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్ చుట్టు గతంలో మాదిరిగానే తిరిగి కంచె ఏర్పాటు చేస్తానని ఏఈ హామీ ఇచ్చారు.

మల్లారెడ్డిపల్లిలో బినామీ కాంగ్రెస్‌ను నమ్మవద్దు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మల్లారెడ్డిపల్లిలో పార్టీ పేరు చెప్పి కార్యకర్తలను తప్పుదారి పట్టిస్తున్న బినామీ కాంగ్రెస్‌ను కార్యకర్తలు ఎవరు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో ఏర్పాటు చేసి సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అదిష్టానం సూచన మేరకు కార్యకర్తలంతా పనిచేయాలని అన్నారు. ఇటీవల కొంత మంది మల్లారెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీ మీటింగ్ అని చెప్పి కార్యకర్తలను తప్పుదారి పట్టిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని అక్కడ నిర్వహించే సమావేశానికి కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నేను పార్టీ ఆదేశాల మేరకు సమావేశాలను నిర్వహిస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మల్లారెడ్డిపల్లిలో నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ప్రతి ఒక్కరు పార్టీ అదిష్టానానికి కట్టుబడి వారి ఆదేశాలు, సూచనల మేరకు పార్టీ పనిచేస్తుందని తెలిపారు. మండలంలో కాని, నియోజకవర్గంలో కాని పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహిస్తే ప్రతి కార్యకర్తకు పార్టీ నిర్దేశించిన ప్రకారం సమాచారం చేరవేస్తున్నట్లు తెలిపారు.

ఎటువంటి సమాచారం లేకుండా కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పి సమావేశాలు నిర్వహిస్తున్న వారి మాటలు నమ్మి పార్టీ క్రమశిక్షణను విస్మరించవద్దని కార్యకర్తలకు హితవు పలికారు. ఈ విషయంపై జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ సీరియస్‌గా తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటుందని కార్యకర్తలకు చెప్పారు.

పేద విద్యార్థులు గొప్పగా చదివితేనే పేదలకు మేలు

వరంగల్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ కందుకూరి సంజీవ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులు కష్టపడి గొప్పగా చదివితేనే పేద వర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ అన్నారు. మండలంలోని సీతంపేట ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు సీతంపేట హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతంపేట హెల్పింగ్ సొసైటీ సభ్యులనుద్దేశించి కందుకూరి సంజీవ్‌మాట్లాడుతూ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పేద విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్న సొసైటీ సభ్యుల మేలు మరువలేనిదన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తూ పేద విద్యార్థులకు అండగా నిలిచి సమాజ మార్పుకు కృషి చేయాలన్నారు. సొసైటీ సభ్యులు చేస్తున్న సేవలను మిగతా స్వచ్ఛంద సంస్థలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగితే సమసమాజ స్థాపన సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీతంటపే హెల్పింగ్ సొసైటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాల మనోవేదన తీర్చలేనిది

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి

తమ కుటుంబ సభ్యులు అకాల మరణం చెందడంతో మృతుల కుటుంబాల మనోవేదన ఎవరు తీర్చలేనిదని వారికి ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి 65వ డివిజన్‌కు చెందిన జనగాని సాంబయ్య, సందెల శాంతవ్వ, సందెల రత్నాకర్‌లు అనారోగ్యంతో మృతి చెందారు. మృతి విషయం తెలిసిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వారి కుటుంబాలను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్థీవ దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యుడిగా వ్యవహరించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ గుగులోతు దివ్యరాణిరాజునాయక్, మార్కెట్ డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, పోలెపాక రాజు, మృతుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులున్నారు.



మహాపడావ్‌ను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందికచెన్నకేశవులు



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9,10 జరుగు మహా పడావ్ ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందిక చెన్నకేశవులు, గన్నారపు రమేష్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో మహా పడవ్ పోస్టర్ ను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం ముందు నుండి నేటి వరకు కొట్లాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ఈరోజు నాలుగు కోడులుగా విభజించి హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుకూలమైనటువంటి చట్టాలను చేస్తున్నటువంటి ఈ కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చేందుకే కార్మిక కర్షక లోకం మహా పడావ్‌లో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో పెట్టుబడిదారులకు అడుగులకు మడుగులు ఒత్తుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ఉద్యమ పోరాటాలు ఆగవన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పర్వతం ఎల్లస్వామి, ఐలయ్య, ముత్యాల శ్రీలత, రఫియా, మైదం యాకయ్య, ఎండి ఫయాజ్ ,నీరటి తదితరులు పాల్గొన్నారు.

ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ధర్నా



నవతెలంగాణ-సుబేదారి

ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ ధర్నా నిర్వహించామని జిల్లా అధ్యక్షుడు జి .ప్రభాకరరెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎ ఐ ఆర్ టి డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డుఏర్పాటు చేయాలని ధర్నా నిర్వహించారు.అంతంతరం కలెక్టర్ కు మెమొరాండం ఇవ్వడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు జి .ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర వ్యాపితంగా 20 లక్షల మంది రావణ రంగ కార్మికులు రావణ రంగ లో పనిచేస్తున్నారు.స్వయం ఉపాధి మీద ఆధారపడి పనిచేస్తున్నారు.వీరిలో చదువుకున్న యువకులు ఎక్కువ శాతం మంది ఉన్నారు. జీవౌనది కోసం ఈ వృత్తిని చేపట్టారని,ప్రజలను,గూడ్స్ ను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి రవాణా లో ట్రాన్స్ పోర్ట్ రంగనీదే కీలక పాత్ర అని ఆయన అన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత ప్రభుత్వానికి ఆదాయ వనరులను సమకూర్చే పెద్ద రంగం, రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఏ లాంటి సంక్షేమ పథకాలు లేవు.2019 మోటారు వాహనాల చట్టం పేరుతో ఇన్సురెన్స్, పిట్నేస్,టాక్సీల పేరు తో కార్మికుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈ క్రింది డిమాండ్ లతో ధర్నా నిర్వహించడం జరిగింది. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,2019 మోటారు వాహనాల చట్టం సవరణ చేయాలని, ప్రమాద బీమా పథకం 10 లక్షలు ఇవ్వాలని, కనీస వేతనం జీ వో నంబర్ 25నీ గెజిట్ గా మార్చి అమలు చేయాలి.పెట్రోలు, డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమ%శీ% లో ఎఐఆర్ టిడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి. ప్రభాకరరెడ్డి, గౌరవ అధ్యక్షుడు సారయ్య, ప్రధానకార్యదర్శి బొల్లారం సంపత్, స్కూల్ బస్ డ్రైవర్స్ ఉపాధ్యక్షడు రమేష్, టీఆర్ సి పిటి యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇబ్రహీం, ఉపాధ్యక్షుడు శ్రీధర్, కార్మిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నార

జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ పంజా మహేష్, ఎంపీటీసీ సూర రమేష్ ఆధ్వర్యం లో భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ డిఈ బాబురావు, ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్, ఉప సర్పంచ్ సూర అశోక్, ఎంపిఓ పాక శ్రీనివాస్, ఏ పి ఓ సుశీల్‌కుమార్, పిఆర్ఎస్ ఏఈ కవిత, పంచాయితీ సెక్రెటరీ కల్లెపు సదానందం, కారోబార్ కారింగులరాజు, ఫీల్డ్‌అసిస్టెంట్ ఐలయ్య స్థానికులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'కి నిరుపేదలందరూ దరఖాస్తు చేసుకోవాలి

మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గూడు లేని నిరుపేదలకు గహలక్ష్మి పథకం ద్వారా గృహాలను అందించాలనే దృఢ సంకల్పంతో ప్రవేశపెట్టిన పథకానికి నిరుపేదలందరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని నిరుపేదలందరూ సొంత ఇంటి స్థలం ఉంటే చాలు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం నుంచి గహలక్ష్మి పథకం వర్తిస్తుందని అన్నారు. రిజిస్ట్రేషన్ పేపర్లు, ఉన్న స్థలం నోటరి,స్థలం ఉండి ఎలాంటి పత్రాలు లేని వారు ఇంటి కాలిస్థలం ఉన్నట్టు జిరాక్స్ కాపీ గ్రామపంచాయతీ నుండి పంచాయతీ కార్యదర్శుల ద్వారా తీసుకోవాలని తెలిపారు. అర్హులందరూ 10వ తేదీ గడువులోపు అందించాలని ఎంపీడీవో కోరారు. వీటన్నింటిని జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. మొదటిరోజు 123దరఖాస్తులు వచ్చాయని. కొన్నింటికి సరియైన పత్రాలు లేకపోవడంతో తీసుకునిరావాలని సూచించినట్టు తెలిపారు.

కీటక జనిత వ్యాధుల కేంద్ర వైద్య బృందం పర్యటన

నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ కు చెందిన కీటక జనిత వ్యాధుల వైద్య బందం వరంగల్ వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము తో పాటు రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలను మంగళవారం సందర్శించింది. ఈ బృందంలోని సభ్యులు టెక్నికల్ ఆఫీసర్ వి.శ్రీనివాస్, కన్సల్టెంట్ ఎన్.లక్ష్మణ్, టెక్నీషియన్ హరినాథ్ కలిసి కీర్తి నగర్, చింతల్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి, ల్యాబ్ లను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది ద్వారా ఆ ప్రాంతాలలో నమోదైన మలేరియా, డెంగ్యూ వ్యాధుల కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర బందంలోని టెక్నికల్ ఆఫీసర్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాధి ప్రభావిత ప్రాంతాలను ముందే గుర్తించి అంటీ లార్వల్ ఆపరేషన్ చేపట్టి, పద్ధతి ప్రకారం వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చల్లా మధుసూదన్, వైద్యాధికారులు డాక్టర్ దిలీప్, డాక్టర్ అర్చన, సబ్ యూనిట్ ఆఫీసర్లు మాడిశెట్టి శ్రీనివాస్, విజయేంద్ర కుమార్, హెల్త్ సూపర్వైజర్ పాలకుర్తి సదానందం, చక్రపాణి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి అధికారంలోకి వస్తే హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడతాం

నవతెలంగాణ-గార్ల

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే యుద్ధ ప్రతిపాదికన స్థానిక రాంపురం సమీపంలో ఉన్న పాకాల చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతామని బిజెపి పార్టీ రాష్ట్ర ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోడ సుందర్ నాయక్ అన్నారు. స్థానిక వర్తక సంఘం భవనంలో జస్వంత్ ఠాకూర్ అధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేల మంది బలి దానాలతో ఏర్పడిన రాష్ట్రంలో ఎన్నికల సమయంలో మాత్రమే పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.మండలంలో ప్రధాన సమస్యగా ఉన్న రాంపురం చెక్ డ్యాం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం, మండలంలో రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణం చేపట్టక పోవడం ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య పనికి నిదర్శనం అన్నారు. ఉన్నత విద్యను చదివి ప్రజా సేవ చేయడానికే రాజకీయాలలోకి వచ్చానని రానున్న ఎన్నికలలో ఇల్లందులో బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎంటో చూపిస్తామని అన్నారు. నూతనంగా ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన సుందర్ నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రావూక విమల్ కుమార్ జైన్, జిల్లా, నియోజక వర్గ,మండల నాయకులు మాధవ్, నాగరాజు,రాహుల్, సందీప్, రాము, టి.నాగరాజు, బుచ్చిబాబు, జి.దేవా, కె.రాజేష్ తదితరులు ఉన్నారు.

ఆదివాసీ ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి

ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్

నవతెలంగాణ-కొత్తగూడ

దేశవ్యాప్తంగా ఆదివాసి ప్రజలపై బీజేపీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా భారతదేశ ఆదివాసి ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని ఐఎఫ్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవ పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య అధ్యక్షతన ప్రపంచ ఆదివాసి పోరాట దినం సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ భారతదేశ మూలవాసులైన ఆదివాసి గిరిజన ప్రజల హక్కులు, భారత రాజ్యాంగబద్ధంగా ఏర్పడ్డ హక్కులను,చట్టాలను,అటవీ నియమాలను తగ్గిస్తూ,వాటిని నీరుగారుస్తూ ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ ఆదివాసులపై దాడులు హత్యలు ఇప్పటికీ జరుగుతున్నాయని వీటి వెనక కుకీజాతి హనం వెనుక మైనింగ్ లాబీలు కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు కూడా దాగి ఉన్నాయన్నారు. అటవీ సంరక్షణ చట్టం 1980 నియమాలకు చేసిన మౌలిక సవరణలను ప్రతిఘటిద్దామన్నారు.ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకొనుటకు దేశ ఆదివాసి ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ సదస్సులో పార్టీరాష్ట్ర నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, పిఓడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆగబోయిన నర్సక్క, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి పద్మ, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, పుల్లన్న, రైతు కూలి సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బూర్క బుచ్చి రాములు, యాదగిరి యుగంధర్, సిద్ధబోయిన జీవన్, దుర్గారం సర్పంచ్ సనుప నరేష్, పసునూరి రాజమల్లు, పూర్ణ, నరేష్, వజ్జ సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం... ఆత్మవిశ్వాసంతో అడుగులు వేయాలి

మోటివేషనల్ స్పీకర్ గణేష్ కుప్పాల

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తే విజయం తథ్యమని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కుప్పాల గణేష్ పేర్కొన్నారు. వెలికట్ట వాసి, ఎన్నారై ఆబోతు మధు విజ్ఞప్తి మేరకు లండన్‌కు చెందిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గణేష్ మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నితిన్ ఫౌండేషన్, మండలంలోని గుర్తూరు మోడల్ స్కూల్‌లను సందర్శించి వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ కీలకమని, ప్రతి ఒక్కరికి ఒక లక్ష్యం ఉండాలన్నారు. ఆ లక్ష్యసాధనకు సంకల్పబలంతో అడుగులు వేయాలని, అందులో భాగంగా ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు. లక్ష్యం, ఆత్మవిశ్వాసం రెండు ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదని అభిప్రాయపడ్డారు.ప్రాథమికంగా ఐదు విషయాలను విద్యార్థులు ఎప్పుడూ గుర్తుంచుకుంటే విజయాలు దరిచేరతాయన్నారు. అందులో ఒకటి ఆడంబరమైన జీవితం లేకున్నా పర్వాలేదని, కానీ లక్ష్యం అనేది తప్పకుండా ఉండాలన్నారు. మనల్ని ఒకరు కించపరిచినా, అమర్యాదగా ప్రవర్తించినా ఉపేక్షించకుండా ప్రతిఘటించాలన్నారు. అందుకు ఆత్మవిశ్వాసం అవసరమని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతి పరిజ్ఞానంలో సెల్‌ఫోన్స్ ఎంతవరకు వినియోగించుకోవాలో అంతవరకు మాత్రమే వినియోగించుకోవాలని, అందుకు స్వీయనియంత్రణ అవసరమన్నారు. ఆ తరువాత ప్రణాళిక, నిబద్ధత ఈ ఐదు అంశాలను ఎప్పుడూ దృష్టిలో ఉంచుకుని అనుసరిస్తే మంచి విద్యార్థులుగా రాణించి, సమాజహితం కోరే మేటి పౌరులుగా ప్రతి ఒక్క విద్యార్థి ఎదగుతారని ఆకాంక్షించారు. ఎక్కడున్నా, ఎలాఉన్నా అందరికన్నా మనల్ని అమితంగా ప్రేమించేది మన తల్లిదండ్రులన్న విషయాన్ని మరువకూడదని, వారికి ఇచ్చే స్థానం ఎప్పుడూ ఉన్నతంగా ఉండాలని సూచించారు. వీటన్నింటితో పరిపూర్ణమైన వ్యక్తిత్వ వికాసం ఏర్పడుతుందన్నారు. ఇద్దరు పేద విద్యార్థులను దత్తత తీసుకొని వారికి ఉద్యోగం వచ్చేవరకు పూర్తి ఖర్చులు భరిస్తానని గణేష్ హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తక్కెళ్ళపల్లి రవీంద్ర, తొర్రూరు హెచ్ఎం బివి రావు, గుర్తూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు చేసుకోవాలి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ పీ.సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కూరగాయల వ్యాపారులు వారికి కేటాయించిన స్థలంలోనే కూర్చోవాలని మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కమిషనర్ పి సరస్వతి అన్నారు. మంగళవారం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సందర్శించి వారికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ చుట్టుపక్కల గాని బయట కూడా వ్యాపారం చేస్తున్నారని, వచ్చిన ఫిర్యాదుల మేరకు మార్కెట్‌ను సందర్శించడం జరిగిందన్నారు. ఇంటిగ్రేటెడ్ ప్రహరీ చుట్టుపక్కల ఎవరు కూడా కూరగాయలు అమ్మరాదని, అమ్మినట్లు తెలిస్తే మున్సిపల్ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కుళ్ళిపోయిన కూరగాయలను ఇష్టం వచ్చినట్టు రోడ్లమీద, కాళీ ప్రదేశాల్లో పడవేయొద్దన్నారు. మున్సిపల్ ట్రాక్టర్ వచ్చినప్పుడు మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి మిర్చి నారు పంటలను పరిశీలించిన ఏఇఓ.రామకృష్ణ

నవతెలంగాణ-నర్సింహుల పేట

మండలంలోని అక్కిరాల, నర్సింహులపేట గ్రామం లోని పత్తి,మిర్చి నారు పంటలను పరిశీలించడం జరిగిందని మండల ఏఈఓ రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులకు క్షేత్ర సందర్శన చేయించడం జరిగింది. ప్రస్తుతం వివిధ పంటల్లో కనిపిస్తున్న చీడ పీడలు మిరపలో మిరప నారు నాటుకునే దశలో ఉంది. కనుక ప్రతి రైతు ఒకటే సమయంలో మాంకో జెబ్ మందులో పేర్లను ముంచి నాటుకోవాలి. ఈ విధంగా ముంచి నాటుకోవడం వల్ల వేరుకుళ్ళు తెగులు అనేది ఆశించకుండా కాపాడుకోవచ్చు.

గృహలక్ష్మి పథకానికి...

దరఖాస్తుల ఆహ్వానం

తాహసిల్దార్ వివేక్

నవతెలంగాణ-నర్సింహులపేట

మండల పరిధిలోని గృహలక్ష్మి పథకం కింద లబ్ధి పొందుటకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ వివేక్ మండల ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దరఖాస్తులను ఈ నెల 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్ బుక్, నివాస స్థలానికి చెందిన పత్రాలు, వికలాంగులు సదరం సర్టిఫికెట్ తప్పనిసరిగా దరఖాస్తుతో పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తాహసిల్దార్ సంజీవ, ఆర్ఐ సైదులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

డీఎంహెచ్ఓగా డాక్టర్ అంబరీష్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారిగా డా.అంబరీష్ జిల్లా కలెక్టర్ కె.శశాంకను తన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి బాధ్యతలు చేపట్టారు. అనంతరం కార్యాలయ అధికారులు,సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ డీఎంహెచ్‌వోనుశాలువాతో సత్కరించారు.

ఇంటి పర్మిషన్ క్యాన్సిల్ చేసిన పంచాయతీ కార్యదర్శి

పర్మిషన్ ఇచ్చిన ఓ కార్యదర్శి ... మరో కార్యదర్శి పర్మిషన్ రద్దు

నవతెలంగాణ-నర్సింహులపేట

ఓ పంచాయతీ కార్యదర్శి ఇంటిపర్మిషన్ ఇచ్చి, ఆ పర్మిషన్‌నే మరో పంచాయతీ కార్యదర్శి రద్దు చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం స్టేజి గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. ఈ విషయం ఆలస్యంగా వెలిలోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. పెద్దనాగారం స్టేజ్ గ్రామపంచాయతీకి చెందిన పల్లె సురేందర్ రెడ్డి హౌస్ బిల్డింగ్ పర్మిషన్ పొందాడు. ప్రోజ్డింగ్ నెంబర్ 24/బీపీ 2022 హౌస్ బిల్డింగ్ పర్మిషన్ ఆర్డర్‌ను, తేదీ 21.09.2022న పంచాయతీరాజ్ ఆక్ట్ ప్రకారం రెండు సంవత్సరాల గడువుతో రూ.4797 రూపాయలను గ్రామపంచాయతీలో జమ చేశారు. దీనిని ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి రద్దు చేశారు. గ్రామ పంచాయతీకి చెందిన అన్ని డాక్యుమెంట్స్‌తో కూడిన పర్మిషన్‌ను అప్పటి కార్యదర్శి శ్రావణి ఇస్తే, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి రద్దు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ పంచాయతీ కార్యదర్శి గతంలో మాటేడ్‌లో పనిచేసి సస్పెండ్‌కు గురైన విషయం అందరికీ తెలిసిందే. అది మరవక ముందే ఇంటి పర్మిషన్లు రద్దు చేయడం ఏమిటని.? ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి న్యాయం చేసి, కార్యదర్శి పై చర్యలు తీసుకోవాల్సిందిగా బాధితుడు కోరుతున్నాడు.

అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన యూత్ నాయకులు

నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని పోచంపల్లి గ్రామంలో ముత్యాలమ్మ, మహంకాళ మ్మ వార్లకు మంగళవారం గ్రామానికి చెందిన జర్నలిస్టు వంశీ ఆధ్వర్యంలో యూత్ నాయకులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఇటీవల ఆలయంలో ప్రమాదవశాత్తు దీపం అంటుకుని అ మ్మవారి చీర, విగ్రహం పాక్షికంగా ధ్వంసమైంది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాలతో దాతలు రాష్ట అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ దేవగిరి రమేష్ శర్మ, పాలకుర్తి దేవస్థాన ధర్మకర్త కోడూరు నర్సింహారెడ్డి సహాకారంతో ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసి,గణపతి పూజ, ప్రాతఃకాల మండప పూజ, దుర్గాదేవి హెూమం, మత్యుంజయ హెూమం, సుదర్శన హెూమం, పూర్ణాహుతి, యంత్రప్రతిష్ఠ, కుంభం, ప్రాణ ప్రతిష్ఠ ఆశీర్వచనం నిర్వహించారు. కార్యక్రమంలో కోటగిరి ఉదయ్ కిరణ్, బొత్త ల సాయి, సుధగాని మహేష్, బెల్లంకొండ అభినాష్, పులి ఆదర్శ్, బూడిద చరణ్, పబ్బతి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి : యుఎస్‌పిసి డిమాండ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

సిపిఎస్ ను వెంటనే రద్దు చేయాలని యు.ఎస్.పి.సి డిమాండ్ చేసింది మంగళవారం మండల కేంద్రంలోని విద్య ,ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు యు.ఎస్.పి.సి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిరసనగా జిల్లా స్థాయిలో ఆగస్ట్ 12 వ తేదీన జిల్లా స్థాయిలో ధర్నా,ర్యాలీ నిర్వహించనున్నామని జిల్లా స్టీరింగ్ కమిటి నాయకులు చంద్రశేఖర్ రావు, లక్మయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ ట్రైనింగ్ సెంటర్ ఆవరణలోగోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ విధానం పై ప్రభుత్వం ఎన్నికలకన్నా ముందే స్పష్టం చేయాలని ,వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పిఆర్‌సి కమిటీని నియామకం చేసి ఐఆర్ ప్రకటించాలని, ఉపాధ్యాయుల బదిలీలు,ప్రమోషన్స్ పై చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఈపి 2020ని రద్దు చేయాలని, శాస్త్రీయ విద్యావిధానాన్ని అనుసరించాలని, ఇన్కమ్ టాక్స్ పరిధిని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి డివిఎల్ఎన్ మూర్తి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి (యుఎస్‌పిసి) మండల స్టీరింగ్ కమిటీ నాయకులు మాడిశెట్టి కృష్ణమూర్తి, కనకయ్య (టీఎస్ యు టిఎఫ్), అంకుశావలి,(టిపిటిఎఫ్) శ్రీవాస్ రెడ్డి (డిటిఎఫ్)లతో నాయకులు కనకయ్య, సద్గుణా చారి, అంబదాస్, సత్తిరెడ్డి, నర్సింహులు, ప్రభాకర్ బాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తికి బాడీ ఫ్రీజర్‌లు

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తికి బాడీ ఫ్రీజర్లను లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వరావు అందజేశారు. మంగళవారం మండల కేంద్రంలో గల సుధా టెక్నో స్కూల్లో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, జోన్ చైర్మన్ నంగునూరు రవీందర్, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు వీరమనేని సోమేశ్వరరావు ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ల ను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి దత్తత తీసుకున్న గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా దాతల సహకారంతో పాటు తన సహకారంతో బాడీ ఫ్రీజర్లను అందించామని తెలిపారు. బాడి ఫ్రీజర్లకు అయ్యే ఖర్చులను లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా భారతి 50 శాతం నిధులను సమకూర్చుకోగా తనవంతుగా 50 శాతం నిధులతో బాడీ ఫ్రీజర్ లను కొనుగోలు చేశామని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి తీసుకున్న దత్తత గ్రామాలు దర్దేపల్లి, తీగారం, విసునూరు, చెన్నూరు గ్రామాలకు బాడీ ఫ్రీజర్లను దాతల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ముఖ్య నాయకులు ఎర్రబెల్లి రాఘవ రావు, డాక్టర్ మంద బుచ్చిరెడ్డి, రీజియన్ కార్యదర్శి బజ్జురి వేణుగోపాల్, సారంగపాణి, చెన్నూరి వెంకటేశ్వర్లు, రాపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయ బోనాలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని చర్లపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో ముందస్తు బోనాల పండుగ ఉత్సవాల్ని ఘనంగా నిర్వహించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు.ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో తెలంగాణ ప్రజలు అత్యంత గొప్పగా నిర్వహించే ముత్యాలమ్మ బోనాల పండుగను మంగళవారం పెద్ద ఎత్తున పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, అలంకరించిన బోనాలు చిన్నారి ఆడబిడ్డలు వైభవంగా నిర్వహించి ఉపాధ్యాయులను తల్లిదండ్రులను మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తండా ప్రభాకర్, తనుజా,ఎమ్మెస్ భాను, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ ,జైపాల్ రెడ్డి, నర్మదా ,పద్మావతి, ఉమా, రజిత తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రవాణారంగ కార్మికుల ధర్నా

నవతెలంగాణ-హన్మకొండ



హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐఆర్‌టీడబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మంగళవారం ధర్నా చేపట్టి అనంతరం కలెక్టర్‌కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది రవాణారంగ కార్మికులు పనిచేస్తున్నారు.స్వయం ఉపాధి మీద ఆధారపడి పనిచేస్తున్నారు. వీరిలో చదువు కున్న యువకులు ఎక్కువ శాతం మంది ఉన్నారు. జీవనోపాధి కోసం ఈ వృత్తిని చేపట్టారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత ప్రభుత్వానికి ఆదాయ వనరులను సమ కూర్చే పెద్ద రవాణా రంగం. ఈరంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఏలాంటి సంక్షేమ పథకాలు లేవు. 2019 మోటారు వాహనాల చట్టం పేరుతో ఇన్సురెన్స్, పిట్నేస్, టాక్సీల పేరుతో కార్మికుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. రావణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, 2019 మోటారు వాహనాల చట్టం సవరణ చేయాలని, ప్రమాద బీమా పథకం 10 లక్షలు ఇవ్వాలని, కనీస వేతనం జీవో నెంబర్ 25ని గెజిట్‌గా మార్చి అమలు చేయాలి,పెట్రోలు, డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఏఐఆర్‌టీడబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.ప్రభాకరరెడ్డి, గౌరవ అధ్యక్షులు డి.సారయ్య, ప్రధానకార్యదర్శి బొల్లారం సంపత్, స్కూల్ బస్ డ్రైవర్స్ ఉపాధ్యక్షులు డి.రమేష్, టీఆర్‌సీపీటీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, టీఆర్‌సీపీటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎండి.ఇబ్రహీం, టీఆర్‌సీపీటీయూ ఉపాధ్యక్షుడు శ్రీధర్, కార్మిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి: యూఎస్‌పీసీ

నవతెలంగాణ-పర్వతగిరి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) నిర్వహించ తలపెట్టిన మహాధర్నా గోడపత్రికను మంగళవారం పర్వతగిరి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. యూఎస్‌పీసీ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆగష్టు 12న జిల్లా కేంద్రాలలో యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా, ర్యాలీ కార్యక్రమానికి ఉపాధ్యాయులందరు సంఘాలకతీతంగా కదిలి రావాలన్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత ఏడు సంవత్సరాలుగా పదోన్నతులు, అయిదు సంవత్సరాలుగా బదిలీలు లేక ఉపాధ్యాయులు నైరాశ్యంలో ఉన్నారని, కోర్టు కేసుల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపి బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టి ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సందిగ్ధతను తొలగించాలని డిమాండ్ చేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వెంటనే పీఆర్‌సీ కమిటీని నియమించి, మధ్యంతర భృతి(ఐఆర్)ని ప్రకటించాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, గెస్ట్ అధ్యాపకుల పేరుతో జరుగుతున్న శ్రమ దోపిడీని అరికట్టి సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేసి ఆవ్యవస్థను రద్దు చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ అనంతరం భరోసా లేకుండా చేసిన ఎన్.పి.యస్(సిపియస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్(ఒపియస్) విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో అశాస్త్రీయ పోకడలకు ఊతమిచ్చే జాతీయ విద్యావిధానం(ఎన్ఇపి)ను రద్దు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. ట్రెజరీల్లో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటిని వెంటనే మంజూరు చేయాలని నినదించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పాక శ్రీనివాస్, మహంకాళి రామస్వామి, నాగేశ్వర్ రావు, రమేష్, శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్, చంద్రమౌళి, ఎల్ల రాజు, బైరి తిరుపతి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జలీల్, ప్రసన్నలక్ష్మి, ఇందిరా, నిర్మల, భాస్కర్, పద్మ, ఉషశ్రీ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



యూఎస్‌పీసీ ధర్నాను జయప్రదం చేయండి



టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు

నవతెలంగాణ- శాయంపేట

ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఈనెల 12న ఏకశిలా పార్కు వద్ద చేపడుతున్న ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ పాల్గొని జయప్రదం చేయాలని యూఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనం ఆవరణలో మంగళవారం యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ముద్రించిన సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వెంటనే నిర్వహించాలని, వేతన సవరణకు సంబంధించి రెండవ పిఆర్‌సీ కమిటీని వెంటనే నియమించాలని, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి చెల్లించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్ నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల డిమాండ్ల సాధన కోసం యూఎస్‌పీసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 12న ర్యాలీ, ఏకశిలా పార్కు వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి పెండింగ్ సమస్యలపై దృష్టి పెట్టాలని, ఉపాధ్యాయులకు వేతనాలు 1వ తేదీన చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మండల నాయకులు రవికుమార్, శ్రీనివాస్, చంద్రమౌళి, తిరుపతిరెడ్డి, రషీద్, కె.భారతి, లక్ష్మి, అనిత , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్లను పట్టించుకోని ఎమ్మెల్యే: మొలుగూరి భిక్షపతి





రోడ్లు దాటలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు

నవతెలంగాణ-నడికుడ

భారీ వర్షాలకు దెబ్బతిన రోడ్లను తిరిగి నిర్మించేది ఎప్పుడని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డిని ప్రశ్నించారు. పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలంలోని పలు గ్రామాలలో మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ముస్తాలపెల్లి, చౌటుపర్తి మధ్యనున్న కల్వర్టు కూలిపోవడంతో ముస్తాలపెల్లి, చౌటుపర్తి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయన్నారు. నార్లపూర్, వెంకటేశ్వర్లపల్లి మధ్య బ్రిడ్జి రెండు చోట్ల కూలిపోవడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. వ్యవసాయ కూలీలకు, అత్యవసరంగా అనారోగ్య రీత్యా పరకాలకు రావలసిన పేషెంట్లకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. భారీ వర్షాలతో కూలి పోయిన బ్రిడ్జిని పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి పరిశీలించినందుకు వెళ్లి నార్లపూర్ గ్రామంలోని ఆగి వర్షాలు తగ్గడంతోనే ఒక్కరోజులోనే బ్రిడ్జి పనులు పూర్తి చేస్తా నని హామీ ఇచ్చిన కాంట్రాక్టర్ ధర్మారెడ్డి మీ హామీలకే పరిమితమా అని ప్రశ్నిం చారు. అభివృద్ధి ప్రధాత అని చెప్పుకునే ఎమ్మెల్యే వీటికి కాంట్రాక్టు బిల్లులు రావని తెలిసి పనులు ప్రారంభిస్తాలేడని ఎద్దేవా చేశారు. దామర మండలంలో పలు గ్రామాలకు మంచి రోడ్లు ఉన్న వాటికి కాంట్రాక్టు పని కోసం రూ.61 కోట్లు మంజూరు చేయించుకుని పనులు చేస్తున్నారని, ఆకాంట్రాక్టు పనుల డబ్బులతోనే రాబోయే ఎన్నికల్లో ఖర్చు పెడతావా అని ప్రశ్నించాడు. ప్రజలు నరేంద్ర మోడీ వైపు మొగ్గు చూపుతున్నారని, రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుం దన్నారు. పరకాల ఎమ్మెల్యే ఎంత ఖర్చుపెట్టినా పరకాల నియోజకవర్గ ప్రజలు ఓడించుడు ఖాయమన్నారు. పరకాల గడ్డ బిజెపి అడ్డా అని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు పరకాల కౌన్సిలర్ ఆర్‌పీ జయంతిలాల్, బీజేపీ నాయకులు మంద టునిట్, సురేష్, జగన్, రాజు, నవీన్, సుధీర్ మల్లికార్జున్, మహేందర్, అనిల్, సమ్మిరెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటలో సంరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-శాయంపేట

పత్తి పంటలో పంట సంరక్షణ పద్ధతులైన భౌతిక, యాంత్రిక, జీవ రసాయనిక పద్ధతులను అవలంభించడం వల్ల నేల సారవంతాన్ని కాపాడుకోవచ్చని ప్రజ్వల్ ఎఫ్.పి.సి.ఎల్ టెక్నికల్ కోఆర్డినేటర్ కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలోని పత్తి పంట క్షేత్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటలో సమగ్ర సస్య రక్షణ పద్ధతులు ఆలంభించాలని, దీంతో పెట్టుబడి ఖర్చును ఆదా చేసుకోవచ్చన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో నేల గడుసు పారిపోవడం వల్ల మొక్కలు ఎదిగే పరిస్థితి లేదన్నారు. వీటికి అంతర కృషి చేసి 19:19:19 లాంటి ద్రావణాలను పిచికారి చేయాలని సూచించారు. భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేట్ పియు మేనేజర్ అక్కల రమేష్, రేగొండ ప్రజ్వల్ పియు మేనేజర్ బత్తిని శ్రీనివాస్, క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

పరకాలలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలో బిజెపి కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు అధ్యక్షతన సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాక్షేత్రంలో ప్రజల యొక్క కష్టసుఖాలలో పాలు పంచుకోవడంలో బిజెపి కార్యకర్తలు ముందు ఉంటారన్నారు. పరకాల ఎమ్మెల్యే ప్రజల బాగోగులను పక్కనపెట్టి సొంత ప్రయోజనాలు చూసుకుంటున్నారన్నారు. వరుసగా వర్షాలు పడి పంట నష్టం జరిగితే స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి ఎకరానికి రూ.10వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఏఒక్క రైతుకు కూడా అందలేదని తెలిపారు. నాలుగు సంవత్సరాలు రుణమాఫీ ఎత్తని కేసీఆర్ ఇప్పుడు ఎన్నికల ముందు రుణ మాఫీ చేస్తానని అంటున్నారని ఎద్దేవా చేశారు. పేదల ఓట్లను కొల్లగొట్టడానికి గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభించారన్నారు. ఎన్ని ఎత్తులు వేసినా ప్రజలు రాబోయే ఎన్నికల్లో పరకాలలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, దామెర సర్పంచ్ గురజాల శ్రీరామ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ప్రసాద్, రతన్, వేల్పుల రాజకుమార్, గన్ను సతీష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకులే ఎస్సీ వర్గీకరణ సాధించుకోవాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

చివరి దశలో ఉన్నటువంటి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో మాదిగ యువకులే ముందుండి వర్గీకరణ సాధించుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎంఎస్పి సీనియర్ నాయకులు మామిడిపల్లి రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుకుమార్ పాల్గొని మాట్లాడారు. ఎస్సీల వర్గీకరణ చెయ్యని అధికార పార్టీకి మరియు వర్గీకరణ పైన మాట్లాడని ప్రతిపక్షాల మొండి వైఖరికి నిరసనగా త్వరలో జరుగు మాదిగల విశ్వరూపం మహా సభను విజయవంతం చేయాలని సుకుమార్ మాదిగ కోరారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం తుదిదశ కు చేరుకుని పార్లమెంట్లో బిల్లు చట్టబద్ధత సాధించుకునే దిశగా ఉందని ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి మాదిగ బిడ్డ పార్టీలకు అతీతంగా ఏకం కావాలని విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు గడుస్తున్న వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టకుండా మాదిగలను మోసగిస్తున్నదని అన్నారు.ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో తెలంగాణలో త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ పార్టీని ఒక్క సీటు గెలవకుండా ఓడిస్తామని హెచ్చరించారు. పార్లమెంట్లో ప్రతిపక్షాలుగా పార్టీలు మౌనం వీడి వర్గీకరణ పైన మాట్లాడి బీజేపీ ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచాలని ప్రతిపక్షాలను డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మంద రవి మాదిగ,పెరుమండ్ల శ్రీనివాస్ మాదిగ,పేరుమండ్ల హరి,మామిడి రవి,అర్షం బాబు,బరుపట్ల యుగెందర్,మంద సురేందర్ తదితరులు పాల్గొన్నారు.